PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 102 | విజయవాడ, గురువారం 13 నవంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 13 November 2025 | Rs

ప్రముఖ సాహితీవేత్త కొలకలూరి ఇనాక్‌కు గురజాడ పురస్కారం

- 30న జస్టిస్ మానవేంద్రరాయ్ ద్వారా ప్రదానం

2

వారిద్దరికీ చోటు ఖాయం

8

సొంతింటి కల సాకారం చేస్తాం

- 2029 నాటికి ప్రతి పేదవాడికి ఇల్లు : ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఒకే రోజు 3,00,192 గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారం చేస్తామని, 2029 నాటికి ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి సర్కారు ఏర్పడిన 17 నెలల వ్యవధిలోనే రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 గృహ ప్రవేశాలు చేపట్టామని, ఉగాది నాటికి మరో 5.98 లక్షల గృహ ప్రవేశాలు చేపడతామని తెలిపారు. బుధవారం ఆయన అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో 'మన ఇల్లు - మన గౌరవం పేరిట' రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 గృహాలను పేద కుటుంబాలకు అందించి వారిని గృహ యజమానులను చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవగుడిపల్లిలో ఇద్దరి లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. అనంతరం సభావేదిక ప్రాంగణంలో హౌసింగ్, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 2014-19లో టిడిపి హయాంలో రూ.16 వేల కోట్లతో చేపట్టిన 23 లక్షల ఇళ్లలో ఎనిమిది లక్షలు పూర్తి చేశామన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2.73 లక్షల లబ్ధిదారులకు బిల్లులు చెల్లించలేదని విమర్శించారు. పెండింగ్ బిల్లులకు సంబంధించిన రూ.900 కోట్ల బకాయిలను చెల్లిస్తామన్నారు. పట్టణ ప్రాంతాలకు 3, 4 ప్యాకేజీల కింద ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.

లబ్ధిదారుకు ఇంటి తాళం అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిములకు అదనపు నిధులు

రాష్ట్రంలో 5.98 లక్షల ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోవడానికి కారణాలను ఆరా తీశామని, వైసిపి ప్రభుత్వం ఇళ్ల లబ్ధిదారులకు ఇచ్చే మొత్తాన్ని తగ్గించడమే ఇందుకు కారణమని తేలిందని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిములకు రూ.లక్ష నుంచి రూ.50 వేల వరకు అదనపు నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవడంలో గత వైసిపి సర్కారు విఫలమైందన్నారు. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులకు సైతం నీళ్లివ్వలేకపోయారని, గండికోట, వెలిగల్లు నుంచి సైతం నీటిని తీసుకోలేకపోయారని విమర్శించారు. రాష్ట్రాన్ని బాగు చేయడానికి టిడిపి, బిజెపి, జనసేన జట్టు కట్టాయని తెలిపారు. జాతీయ రహదారుల తరహాలో నదులను అనుసంధానం చేయాలన్నారు. మొంథా తుపాను వల్ల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు రూ.500 కోట్లతో మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నదుల అనుసంధానం తన జీవితాశయమన్నారు. రాష్ట్రంలో గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేశామని, పెన్నా-వంశధార నదులను అనుసంధానించాల్సి ఉందని తెలిపారు. దేశంలో గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఎ.శ్రీధర్, హౌసింగ్ రాష్ట్ర చైర్మన్ తాతంబాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్, కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్‌పి సుధీర్ కునుబిల్లి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో విద్యార్థి ఆత్మహత్య

3

ఉన్నత విద్య గొప్పఆస్తి

- రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

3

వైద్య కళాశాలలను ప్రయివేటీకరించొద్దు

- వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

2

క్లీన్ ఎనర్జీ కోసం 'అసైన్డ్'

- 26 లక్షల ఎకరాలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం
- నెడ్ క్యాప్ లేదా రూరల్ బోర్డు ద్వారా లీజు ప్రక్రియ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పేదల అసైన్డ్ భూములను కార్పొరేట్లకు అప్పచెప్పే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. రెండు రోజుల క్రితం అసైన్డ్ భూములను 99 ఏళ్లకు లీజుకు ఇవ్వడానికి అవకాశం కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకేసింది. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అసైన్డ్ భూములను గుర్తించడంతోపాటు వాటిని ఏ అవసరాలకు వినియోగించాలో కూడా నిర్ణయించింది. విశ్వసనీయ సమాచారం మేరకు అసైన్డ్ భూములను పునరుత్పాదక (క్లీన్ ఎనర్జీ) ప్రాజెక్టులకు మాత్రమే లీజుకు ఇవ్వాలని ప్రస్తుతానికి నిర్ణయించారు. ఈ మేరకు క్షేత్రస్థాయి వరకు ఇప్పటికే సమాచారం కూడా వెళ్లింది. ఇలా లీజుకు ఇచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 26,43,500 ఎకరాల భూమి సిద్ధంగా ఉన్నట్లు కూడా అధికారులు గుర్తించారు. అధికార యంత్రాంగం సేకరించిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 36,36,748 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. ఫ్రీ హోల్డ్‌కు అర్హమైన భూములు 13,62,345 ఎకరాలు ఉన్నట్లు గుర్తించగా, ఇప్పటికే 9,93,248 ఎకరాలను ప్రభుత్వం ఫ్రీహోల్డ్ చేసింది. మొత్తమ్మీద విద్యుత్తు పునరుత్పాదక ప్రాజెక్టులకు లీజుకు ఇచ్చేందుకు 26,43,500 ఎకరాల భూములున్నట్లు అంచనా! ఈ భూములను సోలార్, విండ్, సిబిజి, పంప్డ్ స్టోరేజీ కంపెనీలకు మాత్రమే లీజుకిచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ప్రభుత్వం ఇప్పటికే దిశా నిర్దేశం చేసింది. నెడ్ క్యాప్ ద్వారా లేదా ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న రాష్ట్ర వ్యాప్త రూరల్ బోర్డు ద్వారా లీజు ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా ఇప్పటికే ఎక్కడెక్కడ పునరుత్పాదక విద్యుత్తు కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చో ఆయా ప్రాంతాలను ఇప్పటికే గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములుంటే వాటిని కేటాయిస్తారు. ప్రైవేటు భూములుంటే వాటిని కంపెనీలు కొనుగోలు చేయడం, లీజుకు తీసుకునే అవకాశం ఎలాగూ ఉంది. అసైన్డ్ భూములుంటే ఆర్డినెన్స్ జారీ అయిన అనంతరం వాటిని కూడా లీజుకు తీసుకునే అవకాశం కంపెనీలకు లభిస్తుంది. అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం ఈ నెలాఖరుకు ఆర్డినెన్స్ జారీ అయ్యే అవకాశం ఉంది. లీజుకిస్తే ఎకరాకు 30 వేల నుంచి 40 వేల రూపాయల కౌలు వస్తుందని, ప్రతి రెండేళ్లకోసారి 5 శాతం పెంచుతారని, లీజుకిచ్చిన కుటుంబంలో నిరుద్యోగి ఉంటే సంబంధిత కంపెనీలో ఉద్యోగం ఇస్తారని అధికారులు చెబుతున్నారు. అయితే, ఈ మేరకు ఇప్పటి వరకు ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదు. ఉత్తర్వులు వచ్చినా ఆచరణలో ఎంత మేరకు అమలవుతాయో వేచి చూడాల్సిందే.

పేదలకు లాభం చేకూర్చేందుకే..
మంత్రి అనగాని సత్యప్రసాద్

పేదలకు లాభం చేకూర్చేందుకు రెవెన్యూ వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణల్లో భాగంగానే అసైన్డ్ భూములను లీజుకిచ్చేందుకు అనుమతులు ఇవ్వబోతున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ చర్య వల్ల పేద, బడుగు రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొంటూ బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రాన్ని రెన్యూబుల్ ఎనర్జీ కేంద్రంగా మార్చడంలో పేద రైతులు భాగస్వాములవుతారని, తద్వారా వచ్చే కంపెనీలు, ఫ్యాక్టరీల్లో పేద రైతుల పిల్లలకు ఉద్యోగాలు కూడా వస్తాయని, ఫలితంగా పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే చర్యల్లో ఈ నిర్ణయం ఒక భాగమని మంత్రి స్పష్టం చేశారు.

ఢిల్లీ పేలుళ్లు ..ఉగ్రదాడే

- కేంద్ర మంత్రివర్గం ప్రకటన
- దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశం

న్యూఢిల్లీ : దేశ రాజధానిలోని ఎర్రకోట వద్ద సోమవారం జరిగిన కారు బాంబు పేలుడు ఘటన ఉగ్రవాదులు జరిపిన దాడేనని కేంద్ర మంత్రివర్గం బుధవారం ప్రకటించింది. ఈ ఘటనలో జరిగిన ప్రాణనష్టంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాసంలో ఆయన అధ్యక్షతన బుధవారం సాయంత్రం కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఢిల్లీ పేలుళ్లకు పాల్పడినవారిని, వారికి సహాయ సహకారాలు అందించినవారిని చట్టం ముందు నిలబెట్టాలని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

క్షతగాత్రులకు ప్రధాని మోడీ పరామర్శ

కాగా పేలుళ్ల ఘటనలో గాయపడినవారిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరామర్శించారు. భూటాన్ పర్యటన ముగించుకొని స్వదేశానికి చేరుకున్న వెంటనే మోడీ నేరుగా ఎల్ఎన్‌జెపి ఆసుపత్రికి వెళ్లారు. క్షతగాత్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ మేరకు ప్రధాని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. 'ఎల్ఎన్‌జెపి ఆసుపత్రికి వెళ్లి ఢిల్లీ పేలుళ్లలో గాయపడినవారిని పరామర్శించాను. త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. దాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం' అని మోడీ పేర్కొన్నారు. అంతకు ముందు ప్రధాని నివాసంలో క్యాబినేట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సిసిఎస్) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతాసలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాల అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీలోని ఎల్ఎన్‌జెపి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

17 నుంచి ఆధార్ స్పెషల్ క్యాంప్‌లు

- గ్రామ, వార్డు సచివాలయాలశాఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 17 నుంచి 26 వరకు రాష్ట్రంలో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాలశాఖ పేర్కొంది. ఈ మేరకు ఆ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా చిన్నారులు 16,51271 మంది ఉండగా, అందులో ఇప్పటి వరకు నిర్వహించిన క్యాంపుల్లో 1,04,776 మంది బయోమెట్రిక్ నమోదు చేయించుకున్నారు. ఇంకా 15,46,495 చిన్నారులు చేయించుకోలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు తప్పనిసరిగా బయోమెట్రిక్ నమోదు చేయించాలని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

గ్లోబల్ ఆస్పత్రి సీజ్

- కిడ్నీ రాకెట్ సూత్రధారి డిసిహెచ్‌ఎస్ ఆంజనేయులు
- ఏడుగురిపై మానవ అవయవాల అక్రమ రవాణా, చీటింగ్, హత్య కేసు నమోదు

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

కిడ్నీ రాకెట్ ఘటన నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిని అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఈ ఘటనపై డెమో అధికారి దేవశిరోమణి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ రమేష్‌బాబు ఆ ఆస్పత్రిలో విచారణ నిర్వహించారు. ఆస్పత్రి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఆస్పత్రికి అనుమతి ఉన్నట్లు సర్టిఫికెట్ లామినేషన్ లేకపోవడంతో ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ అవినాష్‌ను ప్రశ్నించారు. మదనపల్లె కిడ్నీ రాకెట్ సూత్రధారి అన్నమయ్య జిల్లా వైద్యశాలల సమన్వయకర్త (డిసిహెచ్‌ఎస్) డాక్టర్ ఆంజనేయులు అని ప్రాథమిక విచారణలో తేలింది. మత్తుమందు డాక్టర్‌గా సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయనకు మదనపల్లెతోపాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా, అనంతపురం, కడప జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల నిర్వాహకులతో పరిచయాలు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లా స్థాయి అధికారిగా ఉండడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మదనపల్లె ఎస్‌బిఐ కాలనీలో నివాసాల మధ్య అనుమతి లేనిప్రదేశంలో గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సొంతంగా నిర్మించి ఏడాదిగా నిర్వహిస్తున్నారు. ఆయన కుమారుడు అవినాష్ ఆర్థోసర్జన్‌గా, కోడలు శాశ్వతి ఆప్తాలమిక్ సర్జన్‌గా ఉన్నారు. డాక్టర్ ఆంజనేయులు థైరాయిడ్, చక్కెర వ్యాధి తదితర వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు. మదనపల్లి ప్రభుత్వాస్పత్రిలో పిపిపి విధానం ద్వారా అపోలో వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్‌లో డాక్టర్ ఆంజనేయులు తన పలుకుబడిని ఉపయోగించి కోడలు డాక్టర్ శాశ్వతికి మెడికల్ ఆఫీసర్‌గా పోస్టు తెప్పించుకున్నారని విచారణలో తేలినట్లు సమాచారం. మదనపల్లె డయాలసిస్ సెంటర్‌లో టెక్నీషియన్‌గా ఉన్న బాలరంగడును, కదిరిలో డయాలసిస్ టెక్నీషియన్‌గా చేస్తున్న మెహరాజ్‌ను డాక్టర్ ఆంజనేయులు ప్రభావితం చేశారు. దీంతో, వారిద్దరూ అక్కడికి వచ్చే డయాలసిస్ పేషంట్లలో ఆర్థికంగా బలంగా ఉన్న వారిని ఎంపిక చేసి, వారికి కిడ్నీలను ఏర్పాటు చేసే బాధ్యతను తీసుకున్నారు. అక్కడి నుంచి విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన బ్రోకర్లు పద్మ, సత్య, సూరిబాబుతో సంప్రదింపులు జరిపి వీరికి సన్నిహితురాలు, ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఒంటరి మహిళ యమునను ఎంపిక చేసుకున్నారు. తన స్నేహితులతో కలిసి పిక్నిక్‌కు వెళ్తున్నానని తల్లి సూరమ్మ, తమ్ముడు నాగేంద్రతకు చెప్పిన యమున ఈ నెల ఆరున ఇంటి నుంచి బయటకు వెళ్లారు. గత సోమవారం యమున సెల్ నుంచే తల్లి సూరమ్మకు పద్మ ఫోన్ చేసి యమున చనిపోయినట్లు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చి కిడ్నీ రాకెట్ బయటపడింది.

ప్రధాన నిందితుడు డాక్టర్ ఆంజనేయులు

ఈ కేసు వివరాలను రెండో పట్టణ సిఐ రాజారెడ్డి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం బొడ్డపాలెం గ్రామానికి చెందిన యమున (29) భర్త కృష్ణ ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందారని తెలిపారు. గాజువాక మండలానికి చెందిన పద్మ, సత్య, సూరిబాబులకు మదనపల్లె డయాలసిస్ కేంద్రంలో పనిచేసే బాలరంగడు, కదిరి డయాలసిస్ కేంద్రంలో పనిచేసే మెహరాజ్‌లతో పరిచయం ఉందన్నారు. వీరు యమునను నమ్మించి మదనపల్లి తీసుకువచ్చి గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ ఆపరేషన్ వేయించారన్నారు. ఆపరేషన్ సమయంలో యమున చనిపోవడంతో మృతదేహాన్ని తిరుపతికి తరలించి మృతురాలి తల్లికి సమాచారం మిగతా 2లో

సిఐఐ సదస్సుకు సర్వం సిద్ధం

- రేపు ఉదయం ప్రారంభం
- 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధుల రాక
- విశాఖ చేరుకున్న చంద్రబాబు

ముస్తాబయిన వేదిక

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) పార్టనర్ షిప్ (భాగస్వామ్య) సదస్సు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. రేపు(శుక్రవారం) ఉదయం జరగనున్న ప్రారంభ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి రాధా కృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సదస్సు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం రాత్రికే విశాఖకు చేరుకున్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సదస్సు ద్వారా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సమీకరణ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దానికి తగ్గట్లే దేశ, విదేశాల నుండి పెద్ద సంఖ్యలో ప్రతినిధులను ఈ సదస్సుకు ఆహ్వానించారు. 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరు కానున్నారని సమాచారం. బుధవారం రాత్రికే వీరిలో కొందరు విశాఖపట్నం చేరుకున్నారు. పెద్ద సంఖ్యలో రానున్న ప్రతినిధులను దృష్టిలో ఉంచుకుని భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ప్రధానంగా సదస్సు జరిగే విశాఖ ఎయు ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు దాదాపుగా కొలిక్కి వచ్చాయి. విశాఖ సాగర తీరాన్ని పూర్తి స్థాయిలో హంగులు, రంగులతో ముస్తాబు చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో సుమారు 410 ఎంఒయులు జరుగుతాయని, సమ్మిట్ వేదిక నుంచే రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్, విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ కార్యాలయానికి మిగతా 2లో

నేటి నుంచే సిఎం చర్చలు

ముందస్తుగా ఇండో-యూరోప్ రౌండ్‌టేబుల్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సిఐఐ సదస్సు అధికారికంగా శుక్రవారం నుండి ప్రారంభమవుతున్నప్పటికీ ఒకరోజు ముందునుండే రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చల ప్రక్రియను ప్రారంభించనున్నారు. నేటి (గురువారం) ఉదయం నుంచే వివిధ జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో భేటీ అయ్యేందుకు ఆయన కార్యక్రమం సిద్ధమైంది. దీనిలో భాగంగా గురువారం ఉదయం విశాఖలోని నోవాటెల్ హోటల్‌లో ఇండో -యూరోప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని అక్కడకు వచ్చిన ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. అలాగే పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - సస్టైనబుల్ గ్రోత్‌పై నిర్వహించే సదస్సు ప్రారంభ సెషన్‌లో పాల్గొంటారు. తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ దేశాల ప్రతినిధులతో కూడా ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఇదే సమయంలో వైజాగ్ ఎకనామిక్ రీజియన్‌పై నిర్వహించే కార్యక్రమంలో కూడా చంద్రబాబు పాల్గొంటారు. సిఐఐ జాతీయ కౌన్సిల్ నిర్వహించనున్న ప్రత్యేక సమావేశంలో కూడా పాల్గొంటారు. గురువారం రాత్రి ప్రముఖులకు విందు కూడా ఏర్పాటుచేస్తున్నారు. సదస్సు నేపథ్యంలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే సింగపూర్‌కు నేరుగా విమాన సర్వీసులపైనా ఒప్పందం చేసుకుంటారు. విశాఖలో లులూ మాల్‌కు కూడా శంకుస్థాపన చేస్తారు.సదస్సు మొత్తం మీద వంద మందికిపైగా అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

క్రమబద్ధీకరణ తప్పని సరి

- లేని పక్షంలో క్రిమినల్ కేసులు
- 'అక్రమ నిర్మాణాల'పై ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లోని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తరహా నిర్మాణాలు చేపట్టిన వారు తప్పనిసరిగా వాటిని క్రమబద్ధీకరించుకోవాలని, లేని పక్షంలో క్రిమినల్ చర్యలను సైతం ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంటూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్‌బుధవారం జిఓ నెంబరు 225ను విడుదల చేశారు. దీని ప్రకారం ఈ ఏడాది ఆగస్టు 31కి ముందు నిర్మించిన అన్ని అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించారు. ట్యాంకులు, ప్రభుత్వ భూములు, అసైన్డ్, సీలింగ్ భూముల్లో చేసిన నిర్మాణాలు మినహా మిగిలిన వాటిని ఈ ఉత్తర్వుల ప్రకారం క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉంది. ఈ నిబంధనల విడుదల అనంతరం 2019లో విడుదల చేసిన అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ చట్టం రద్దవుతుందని జిఓలో పేర్కొన్నారు. సిఆర్‌డిఏ పరిధిలోని రాజధాని ప్రాంతం మినహా మిగిలిన ప్రాంతానిక తాజా జిఓ వర్తిస్తుందని తెలిపారు. నోటిఫికేషన్ వచ్చిన 120 రోజుల్లోపు క్రమబద్ధీకరణకోసం దరఖాస్తు చేసుకోవాలని లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, అవసమైతే కూలివేస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుతోపాటు రూ.10 వేలు చెల్లించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న తరువాత ఎల్‌టిపి, ఇతర అధికారులు పరిశీలించి ధృవీకరణ సర్టిఫికెట్ ఇస్తే క్రమబద్ధీకరణ జరుగుతుందని, దాన్నే అక్యుపెన్సీ సర్టిఫికెట్‌గానూ పరిగణిస్తామని తెలిపారు

జరిమానాలు ఇలా...

సబ్ రిజిస్ట్రార్ ధృవీకరించిన అక్రమ నిర్మాణ మార్కెట్ విలువ గజం రూ.50 వేలు ఉంటే అటువంటి చోట్ల 100 శాతం జరిమానా విధిస్తారు. రూ.25 వేల నుండి రూ.50 వేలలోపు ఉంటే 90 శాతం, 10 వేల నుండి రూ.25 వేలలోపు ఉంటే 80శాతం, ఐదువేల నుండి పదివేల లోపు ఉంటే 70 శాతం, వెయ్యి నుండి ఐదువేలలోపు ఉంటే 60 శాతం, రూ.1000 వరకూ ఉంటే 50 శాతం జరిమానాగా విధిస్తారు . రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకునే వారు భూమి డాక్యుమెంటు, ఈసి, ప్లాను, భవన ఫోటోలు, ఉల్లంఘించిన ప్రాంతానికి సంబంధించిన ప్లాను, మిగతా 7లో

ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం

- భారత వాతావరణ కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైరుతి బంగాళాఖాతం, పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం బుధవారానికి నైరుతి, ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఉత్తర, ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నట్లు తెలిపింది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తాంధ్ర, యానాంలలో గురువారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశముందన్నారు. దక్షిణ కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకట్రెండు చోట్ల నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

గడువులోపు జెజెఎం పనులు పూర్తి

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జల్ జీవన్ మిషన్ (జెజెఎం) పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో ఈ అంశంపై సమీక్షను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెజెఎం పనులను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ల నేతృత్వంలో పనిచేసే ఈ బృందంలో పిఆర్, ఆర్‌అండ్‌బి, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు ఉండాలన్నారు. జెజెఎం పరిధిలో 5 జిల్లాల్లో ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో మెగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంతో ఈ బృహత్తర పథకాన్ని ప్రారంభించామన్నారు. పశ్చిమ గోదావరి, చిత్తూరు జిల్లాల్లో ఈ పథకంలో భాగంగా రోడ్ల వెంట పైపులైన్ ఏర్పాటు చేసేందుకు రోడ్లు, భవనాలశాఖ, పంచాయతీరాజ్ శాఖల నుంచి అనుమతి పొందాల్సి ఉందని, కొన్ని ప్రైవేటు భూములను సేకరించాల్సి ఉందని, ప్రకాశం జిల్లాలో అటవీ శాఖ అనుమతులు పొందాలని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులు 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అక్రిడిటేషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

- ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్ విశ్వనాథన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పాత్రికేయులకు వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి సమాచార, పౌరసంబంధాల శాఖ జారీ చేసే నూతన అక్రిడిటేషన్‌లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ శాఖ డైరెక్టర్ కెఎస్ విశ్వనాథన్ తెలిపారు. అక్రిడిటేషన్ల జారీకి అర్హత కలిగిన పాత్రికేయుల నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల నమోదుకు ముందుగా మీడియా సంస్థల వివరాలను పోర్టల్‌లో పొందుపరచాల్సి ఉన్నందున సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పెన్‌డ్రైవ్‌లలో పొందుపరిచి, వాటి నకలును విజయవాడలోని సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం పాత్రికేయులకు ఈ నెల 14వ తేదీ నుంచి https://mediarelations.ap.gov.in వెబ్‌సైట్‌లో సూచించిన విధంగా సంబంధిత వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.

ఇమామ్, మౌజన్లకు వేతన బకాయిలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం బకాయిలు రూ.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థికశాఖ కార్యదర్శి వాద్రేవు వినయ్ చంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024లో ఏప్రిల్, మే, జూన్ నెలలు, 2025లో జనవరి నుంచి సెప్టెంబరు వరకూ మొత్తం 12 నెలల గౌరవ వేతనం బకాయిలు ఒక్కొక్కరికీ నెలకు రూ.15 వేల చొప్పున ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేసింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన మైనార్టీ సంక్షేమ దినోత్సవంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. బకాయిలను 24 గంటల్లో విడుదల చేస్తామన్న విషయం తెలిసిందే. ఈ మేరకు అధికారులు నిధులు విడుదల చేశారు. మైనార్టీలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్ తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వైద్య కళాశాలలను ప్రయివేటీకరించొద్దు

- వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- తాడిపత్రిలో పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ర్యాలీలు నిర్వహించారు. తహశీల్దార్లకు, కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేస్తే పేదవాడికి వైద్యం ఎలా అందుతుందని తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ర్యాలీలో శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. గరివిడి నుంచి చీపురుపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బొబ్బిలిలో ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. 30 మందికి మాత్రమే అనుమతి ఇవ్వడంతో ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించారు. తాడిపత్రి నియోజకవర్గంలో యాడికిలో నిర్వహించే ర్యాలీకి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. అనుమతులు ఇచ్చి తనను అడ్డుకోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం నుంచి ఆచంట తహశీల్దార్ కార్యాలయం వరకూ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించడానికి వస్తే కార్యాలయంలో అధికారులెవ్వరూ లేకపోవడంతో వినతి పత్రాన్ని కార్యాలయం గోడకు అంటించారు. తాడేపల్లిగూడెంలో మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు.

నంద్యాల జిల్లా కల్లూరు మండలంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహిస్తున్న వైసిపి కార్యకర్తలు

తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, గూడూరులో మేరిగ మురళి, సత్యవేడులో నూకతోటి రాజేష్, పుత్తూరులో ఆర్‌కె రోజా ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు జరిగాయి. ప్రకాశం జిల్లా దర్శిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి గడియార స్తంభం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. తహశీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్ కార్యాలయాల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

కర్నూలులో ఎస్‌టిబిసి గ్రౌండ్ నుంచి జిల్లా పరిషత్ వరకూ ర్యాలీ నిర్వహించారు. నంద్యాలలో ఉదయానంద రెసిడెన్సి నుండి కలెక్టర్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి జెసికి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పాల్గొన్నారు. నూజివీడులో మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గురుద్వార్ జంక్షన్ నుంచి సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో విమ్స్ మెయిన్‌గేటు నుంచి చినగదిలి తహశీల్దార్ కార్యాలయం వరకు, విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఎవిఎన్ కళాశాల డౌన్ నుంచి టర్నర్ చౌల్ట్రీ వరకు ర్యాలీ నిర్వహించారు. చోడవరంలో మాజీ మంత్రి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ప్రచార పిచ్చి : బొత్స

టిడిపి కూటమి ప్రభుత్వానికి పబ్లిసిటీ ప్రచారం పిచ్చి తప్ప అభివృద్ధి పట్టడంలేదని రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసిపి నాయకులు బొత్స సత్యనారాయణ విమర్శించారు.

విజయనగరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇళ్లు నిర్మించామని చెప్పిన చంద్రబాబు ఎప్పుడు భూ సేకరణ చేశారో, ఎప్పుడు ఇళ్లు నిర్మించారో లెక్కలు చెప్పాలని ప్రశ్నించారు. ఎవరో కార్యక్రమం చేస్తే దానిని తాను చేసినట్లుగా చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. దోపిడీదారులకు, తాబేదారులకు లబ్ధి చేకూర్చడానికే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు.

పాఠశాలల్లో బాలల దినోత్సవం జరపాలి

- జనవిజ్ఞాన వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 14న పాఠశాలల్లో నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక కోరింది. ఈ మేరకు వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎస్ లక్ష్మణరావు, తవ్వా సురేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ మొదటి ప్రధాన మంత్రి, భారతదేశ నిర్మాణ శిల్పి, చిన్నారులకు అత్యంత ప్రియతమ నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆరు దశాబ్దాలుగా ప్రతియేటా నవంబరు 14న బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ప్రతియేటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతోందని పేర్కొన్నారు. సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షల పేరుతో ఈసారి నిర్వహించకపోవడం విచారకరమని తెలిపారు. బాలల దినోత్సవం ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకొని యథావిధిగా ఈ ఏడాది నిర్వహించాలని కోరారు.

చిన్న, మధ్య తరగతి ఆలయాల్లో సిజిఎఫ్ నిధుల వినియోగం

- సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా చిన్న, మధ్య తరగతి ఆలయాల అభివృద్ధికి అధికారులు సిజిఎఫ్ నిధులు వినియోగించాలని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. సిజిఎఫ్, డిడిఎన్ఎస్ నిధులపై బుధవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిజిఎఫ్ నిధుల ద్వారా ఆలయాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, గర్భగుడి, ప్రాకారాలు, రహదారులు, నీటి సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థలు, యాత్రికుల సౌకర్యాల ఏర్పాట్లు, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దేవాదాయశాఖ అధికారులు ఆలయ పునర్నిర్మాణ పనులను సమయానికి పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం నియోజకవర్గాల వారీ వచ్చిన లిస్టుల ఆధారంగా నిధుల కేటాయింపు ఉంటుందని, ఆలయాల అవసరాలు, యాత్రికుల సౌకర్యాలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యత క్రమంలో నిధులు విడుదల చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ధూపదీప నైవేద్య నిధి (డిడిఎన్ఎస్)పైనా సమీక్షించారు. ఈ సమావేశంలో కొత్తగా ప్రతిపాదిత ఆలయాల జాబితా, పనుల పురోగతి, నిధులు వినియోగంపై విస్తృతంగా చర్చించారు. ఈ సమీక్షలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్, కమిషనరు రామచంద్రమోహన్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రాజధానిలో 3 ప్రాజెక్టులకు ఆమోదం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నగరంలో మూడు ప్యాకేజీల్లో వివిధ పనులకు సంబంధించి బుధవారం ఆమోదం లభించింది. అథారిటీ తీర్మానం మేరకు జిఓ నెంబరు 1235 జారీ చేసినట్లు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. దీనిలో ప్యాకేజీ నెంబరు 46లో ప్రపంచబ్యాంకు, ఎడిబి నిధులతో జోన్ 1, 2, 3, 5, 6లో ప్యాకేజీ 47లో జోన్ 4, 7, 8, 10లోనూ ప్యాకేజీ 48లో జోన్ 12, 12ఎలో సీవరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు నిర్మించనున్నారు. ఈ పనులన్నీ మెగా ఇంజినీరింగ్ కంపెనీకి అప్పగించారు.

దీనికోసం 46వ ప్యాకేజీలో 274.76 కోట్లు, 47లో రూ.304 కోట్లు, 48లో రూ.217 కోట్లు వెచ్చించనున్నారు. దీనికోసం 4.65 ఎక్సెస్ ఓవర్ ఇసివి విలువ ప్రకారం టెండర్లు కేటాయించనున్నారు. వీటితోపాటు ప్యాకేజీ 51 కింద క్రిష్టాయపాలెం, వెంకటపాలెం, ఉండవల్లి, పెనుమాక పరిధిలోని జోన్ 8లో అభివృద్ధి పనులకూ అమోదం తెలుపుతూ టెండర్లు పిలిచేందుకు ఆమోదిస్తూ జిఓ నెంబరు 1234 జారీ చేశారు.

క్వాంటం కంప్యూటర్ సెంటర్‌కు రూ.99 కోట్లు

రాజధాని పరిధిలో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణకు వీలుగా రూ.99.62 కోట్లు నిధులు కేటాయించారు. ఈ మేరకు జిఓ నెంబరు 1233 విడుదల చేశారు. త్వరలో ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు పిలవనున్నారు. దీనికి సంబంధించిన కమిషనర్‌కు హక్కులు కల్పించారు.

రెండో పంపింగ్ స్టేషన్

రాజధాని అమరావతి పరిధిలో వరల్డ్ బ్యాంకు, ఎడిబి సాయంతో వరద పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి వీలుగా అనుమతులిస్తూ జిఓ నెంబరు 1231 విడుదల చేశారు. రూ.595 కోట్లతో నిర్మించనున్న ఈ పంపింగ్ స్టేషన్‌ను ఉండవల్లి పరిధిలో నిర్మించనున్నారు. గతంలో ఉన్న పంపింగ్ స్టేషన్‌కు అదనంగా 8,400 క్యూసెక్కుల సామర్థ్యంతో ఇది నిర్మితమవుతుంది.

రూ.7,500 కోట్లకు అనుమతి

రాజధాని నిర్మాణం కోసం నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుండి రూ.7,500 కోట్లు తీసుకోవాలని గతంలో అథారిటీ చేసిన తీర్మానాన్ని ఆమోదిస్తూ జిఓ నెంబరు 228 జారీ చేశారు. ఇప్పటికే వీటికి సంబంధించిన చెక్కును అధికారులు సిఆర్‌డిఎ కమిషనర్‌కు అందజేసిన సంగతి తెలిసిందే.

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ.1,500 కోట్లు

అమరావతి కోసం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రూ.1,500 కోట్లు రుణం తీసుకోనున్నారు. ఇటీవల కేబినెట్లో దీనికి ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది. ఈ మేరకు జిఓ నెంబరు 227 జారీ చేశారు.

రెండో రోజూ ధర్మారెడ్డిని విచారించిన సిట్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండో రోజూ టిటిడి మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారించారు. బాలాజీ బస్టాండ్ సమీపంలోని తాత్కాలిక సిట్ కార్యాలయంలో బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విచారించి పలు ప్రశ్నలు సంధించారు 'ఉన్నత పోస్టులో ఉన్న మీరు గుడ్డిగా సంతకాలుపెట్టడం ఏంటి' అని సిట్ అధికారులు ప్రశ్నించగా... టిటిడి బోర్డు నిర్ణయాలు, కమిటీల సిఫార్సులతో చేయాల్సి వచ్చిందని ధర్మారెడ్డి చెప్పినట్లు సమాచారం. టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని గురువారం విచారించాల్సి ఉంది. అయితే తాను వ్యక్తిగత కారణాల వల్ల రాలేనని, నవంబర్ 15 తరువాత హైదరాబాద్‌లోని తన ఇంటికి వచ్చి విచారించుకోవాలని సిట్ అధికారులను సుబ్బారెడ్డి కోరినట్లు సమాచారం.

వివరంగా సమాధానం చెప్పాను : మాజీ ఇఒ ధర్మారెడ్డి

విచారణ అనంతరం మీడియాతో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు వివరంగా సమాధానం చెప్పానన్నారు. గతంలో టిటిడిలో బాధ్యతలు నిర్వర్తించిన అధికారులను ప్రశ్నించడంలో భాగంగానే తననూ విచారించారని తెలిపారు. కాని కొన్ని ప్రసార మాధ్యమాలు అవాస్తవాలు ప్రసారం చేస్తున్నాయని చెప్పారు. ప్రజలను పక్కదారి పట్టించొద్దని, శ్రీవారి యాత్రికుల మనోభావాలు దెబ్బతీయొద్దని సూచించారు.

పరకామణి ఘటనపై సిబిసిఐడి విచారణ

పరకామణిలో చోరీ ఘటనపైనా సిబిసిఐడి విచారణ కొనసాగుతోంది. పద్మావతి అతిథి గృహంలో సిఐడి డిజి రవి శంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో విచారించారు. అప్పటి తిరుమల టుటౌన్ సిఐ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పలువురు టిటిడి అధికారులు విచారణకు హాజరయ్యారు. పరకామణి చోరీ కేసుకు సంబంధించి 27 సందేహాలతో కూడిన వినతిపత్రాన్ని సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్లరామయ్య అందజేశారు.

గడువులోగా పూర్తి చేయకుంటే కఠిన చర్యలు

- 'వెలిగొండ' పనులపై మంత్రి నిమ్మల తీవ్ర అసంతృప్తి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

'వారం క్రితం వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలించా... మళ్లీ పనులు ఎలా జరుగుతున్నాయో చూడాలని వచ్చా... కానీ పనుల్లో పురోగతి మాత్రం కనిపించడం లేదు..' అని మంత్రి నిమ్మల రామానాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై పనుల్లో వేగం పెంచకపోతే అధికారులతో పాటు ఏజెన్సీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన సొరంగాల వద్ద జరుగుతున్న పనులను బుధవారం మంత్రి నిమ్మల మరోసారి పరిశీలించారు.

తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఫీడర్ కెనాల్‌కు పడిన గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను నిపుణుల బృందంతో కలసి ఆయన పరిశీలించారు. తాను వచ్చి వెళ్లిన వారం రోజులు తరువాత కూడా యుద్ధ ప్రాతిపదికన చేయాల్సిన డీ వాటరింగ్ పనులు, గండ్లు పూడ్చివేత వంటివి పూర్తి కాకపోవటంపై ఆగ్రహించారు. 'ఇలా అయితే ఎలా అంటూ' అసహనం వ్యక్తం చేశారు. రూ.456 కోట్లతో చేపట్టే ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ఈ నెలలో ప్రారంభిస్తామన్నారు. మంత్రి వెంట మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఉన్నారు.

క్షమించాలి..ఇకపై పొరపాటు చేయను

- సినీ నటుడు ప్రకాశ్ రాజ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో సినీనటుడు ప్రకాశ్ రాజ్ బుధవారం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని సిఐడి కార్యాలయంలో అధికారులు ఆయనను సుమారు రెండు గంటల పాటు ప్రశ్నించారు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. '2016లో ఓ యాప్‌కు ప్రమోషన్ చేశా. ఆ యాప్.. 2017లో బెట్టింగ్ యాప్‌గా రూపాంతరం చెందింది. నా ఒప్పందాన్ని అప్పుడు రద్దు చేసుకున్నా. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నాను.

సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశాను. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుంది. కష్టపడితేనే డబ్బులు వస్తాయి కాబట్టి అందరం కష్టపడి పని చేసుకుందాం. ఈ విషయంలో నన్ను క్షమించాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయను' అని ప్రకాశ్ రాజ్ తెలిపారు.

సిట్‌కు జగన్ సమాధానం చెప్పాలి

- మాజీ మంత్రి దేవినేని ఉమా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కల్తీ నెయ్యిపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరుగుతున్న సిట్ ముందు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, టిటిడి మాజీ ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి సమాధానాలు చెప్పాలని టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిట్ దర్యాప్తులో 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని పలు డెయిరీల ద్వారా సరఫరా చేసినట్లు నిర్ధారణ అయిందని చెప్పారు. హైకమాండ్ ఒత్తిడి మేరకే కల్తీ నెయ్యి కొనుగోలు చేశానని అంగీకరించినట్లు పత్రికల్లో వార్తలొచ్చాయని, ఆ హైకమాండ్ ఎవరనేది మాత్రం వెల్లడి కాలేదని చెప్పారు. టిటిడి పరాకామణిలో కోట్ల రూపాయల విదేశీ డాలర్ల చోరీ కేసులో నిందితుడైన సూపర్‌వైజర్ రవికుమార్‌కు రాచమర్యాదలు చేసి బెయిలబుల్ సెక్షన్లతో 41ఎ సిఆర్‌పిసి నోటీస్ ఇచ్చి విడుదల చేశారని ఆరోపించారు. నిందితుడి కుటుంబ సభ్యులతో టిటిడికి బహుమతులు ఇప్పించారని, ఈ దోపిడీ వెనుక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. దోపిడీ చేసిన వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి సహ అందర్నీ శిక్షించాలని, వారి ఆస్తులను రికవరీ ఆఫ్ రెవెన్యూ చట్టం కింద స్వాధీనం చేసుకుని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రముఖ సాహితీవేత్త కొలకలూరి ఇనాక్‌కు గురజాడ పురస్కారం

- 30న జస్టిస్ మానవేంద్రరాయ్ ద్వారా ప్రదానం

ప్రజాశక్తి-విజయనగరం కోట



గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యాన ఏటా ఇచ్చే గురజాడ విశిష్ట పురస్కారం ఈ ఏడాది ప్రముఖ తెలుగు రచయిత, కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గుంటూరుకు చెందిన కొలకలూరి ఇనాక్‌కు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. గురజాడ వర్ధంతి సందర్భంగా ఈ నెల 30న ఇనాక్‌కు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ ఈ పురస్కారాన్ని అందజేస్తారని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. విజయనగరంలోని గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బుధవారం వారు మాట్లాడారు. సాహిత్య రంగంలో ఇనాక్ చేసిన కృషికి కేంద్రప్రభుత్వం 2014లో పద్మశ్రీని ప్రదానం చేసిందని తెలిపారు. 30న జరిగే సాహితీ ఉత్సవంలో తెలుగు సాహిత్య రంగంలో వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారంతో గౌరవిస్తామన్నారు. ఇందుకుగాను జాతీయ స్థాయిలో కవితలను ఆహ్వానించి అందులో ఐదుగురిని ఎంపిక చేసి పురస్కారాలు అందజేస్తామని తెలిపారు.

సైకిల్ ర్యాలీలో పాల్గొన్న హోంమంత్రి అనిత

డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు చర్యలు

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి- పాయకరావుపేట/ ఎస్.రాయవరం (అనకాపల్లి జిల్లా)

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు, మాదక ద్రవ్యాలను, గంజాయిని పూర్తిగా అరికట్టేందుకు యువత, ప్రజలకు అవగాహన కల్పిస్తూ బుధవారం పాయకరావుపేటలో అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యాన అభ్యుదయం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పోలీసు ఉన్నతాధికారులతో కలిసి అనిత ప్రారంభించారు. పాయకరావుపేట నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకూ సుమారు నెల రోజుల పాటు ఈ ర్యాలీ కొనసాగుతుందని హోం మంత్రి తెలిపారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని కోరారు. గంజాయి రవాణా, సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే 112, 1972 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉంటామంటూ సమాజం నుంచి మాదక ద్రవ్యాలను పారదోలుతామంటూ స్థానిక యువతతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాయకరావుపేట సిఐ జి అప్పన్న ఆధ్వర్యాన జరిగిన ఈ ర్యాలీలో విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా, జిల్లా అడిషనల్ ఎస్పి (క్రైమ్) ఎల్.మోహనరావు, అనకాపల్లి డిఎస్‌పి శ్రావణి, నర్సీపట్నం డిఎస్‌పి శ్రీనివాసరావు, పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ జి.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. పాయకరావుపేటలో ప్రారంభించిన అభ్యుదయం సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రానికి అడ్డరోడ్డు జంక్షన్‌కు చేరుకుంది. నర్సీపట్నం డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, స్థానిక సిఐ లడ్డు రామకృష్ణ నేతృత్వంలో పోలీసులు ర్యాలీకి స్వాగతం పలికారు.

ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

- విద్య, ఐటి శాఖ మంత్రి లోకేష్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగబోయే సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ఆహ్వానించేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. ఎన్నికల సమయంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం ఇప్పటి వరకు చేపట్టని ఎంప్లాయిమెంట్ మిషన్ ఇదని పేర్కొన్నారు. అందుకే ప్రతి పాలసీనూ ఉద్యోగాల సృష్టి కోసమే తయారు చేశామన్నారు. 'రాష్ట్రంలో క్వాంటమ్, ఎఐ, మెటీరియల్ సైన్సెస్ రంగాల్లో భవిష్యత్తు అవకాశాలను పరిశీలించబోతున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వం 410 ఒప్పందాలు కుదుర్చుకోనుంది. వీటితో 7.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్, కేంద్ర విమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ఈ సమ్మిట్‌కు రానున్నారు. మొత్తం 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు, 12 అంతర్జాతీయ సంస్థలు, జి-20 దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ వక్తలు హాజరుకానున్నారు. ఈ సదస్సులో మొత్తం 48 సెషన్లు, ఒక ప్లీనరీ, 27 సాంకేతిక సెషన్లు, 3 స్టాండ్ అలోన్ సెషన్లు, 11 రాష్ట్ర పరమైన సెషన్లు ఉంటాయి' అని మంత్రి తెలిపారు. పార్టనర్ షిప్ సమ్మిట్ జరిగే సమయంలో రూ.2.7 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా పెట్టుకున్నామని, గత 16 నెలల్లో 120 బిలయన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు.

సిఐఐ సదస్సుకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేసేందుకు సన్నాహాలు జరగుతున్నాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) నెల్లూరు జిల్లాలో రామాయపట్నం పోర్టు వద్ద గ్రీన్‌ఫీల్డు రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కోసం రూ.లక్ష కోట్ల ఎంఒయును కుదుర్చుకునే అవకాశాలున్నాయని సమాచారం.

గతం పరిస్థితి ఏమిటి?

పెట్టుబడులపై విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో గతంలో ఏం జరిగిందన్నది చర్చనీయాంశంగా మారింది. 2016లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఆధ్వర్యంలో విశాఖ వేదికగా సిఐఐ సదస్సుల్లో రూ.4.78 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 331 ఎంఒయులపై సంతకాలు జరిగాయి. ఐదు లక్షల ఉద్యోగాలు వస్తాయని అప్పట్లో చెప్పారు. 2018లో రూ.4.39 లక్షల కోట్ల పెట్టుబడులతో 734 ఎంఒయు జరిగాయి. 11 లక్షల మందికి ఉపాధి లక్ష్యమన్నారు. ఆ తర్వాత జగన్ ప్రభుత్వం 2023లో పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు నిర్వహించి రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులు, ఆరు లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పింది. వివిధ సందర్భాల్లో ప్రభుత్వాలు చెప్పిన మాటలు ఎలా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం భిన్నమైన పరిస్థితి నెలకొంది. కొత్త పరిశ్రములు, ఉద్యోగాల సంగతి ఎలా ఉన్నప్పటికీ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ముప్పును ఎదుర్కొంటోంది. కాంట్రాక్టు వర్కర్లను నాలుగు వేల మందిని, రెగ్యులర్ వారిని 1500 మందిని యాజమాన్యం తొలగించింది. విశాఖ పోర్టు, షిప్‌యార్డుల్లో రెగ్యులర్ ఉద్యోగులు దాదాపు కనుమరుగయ్యారు. మరోవైపు ఒప్పందాల పేరుతో భూములను పెద్ద ఎత్తున కార్పొరేట్లకు అప్పగిస్తారన్న ఆందోళన సైతం వ్యక్తమవుతోంది.

గ్లోబల్ ఆస్పత్రి సీజ్

మొదటిపేజీ తరువాయి

ఇచ్చారన్నారు. ఈ కేసులో డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు, కిడ్నీ ఆపరేషన్ చేసిన బయటి డాక్టర్ ఒకరు, పద్మ, సత్య, సూరిబాబు, బాలరంగడు, మెహరాజ్‌లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వీరిపై చీటింగ్, మానవ అవయవాల అక్రమ రవాణా, హత్య తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని చెప్పారు.

మా బిడ్డను పొట్టన పెట్టుకున్నారు...

నా కుమార్తె యమున భర్త చనిపోయిన షాపులో పనిచేస్తూ తన పదేళ్ల కుమారుడిని పోషించుకుంటోందని ఆమె తల్లి సూరమ్మ కన్నీటి పర్యంతమయ్యాయి. పిక్నిక్ వెళ్తున్నానని చెప్పి మాయలోల్ల బారినపడి ప్రాణాలు కోల్పోయిందన్నారు. యమునకు సన్నిహితంగా ఉన్న సూరిబాబు, అతనికి తెలిసిన పద్మ, సత్య మా అక్కను నమ్మించి కిడ్నీ తీసేసి చంపేశారని ఆమె తమ్ముడు నాగేంద్ర ఆరోపించారు. మానవ అవయవాలను దోచుకుంటున్న డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతురాలి బాబాయ్ అప్పారావురెడ్డి, మామయ్య నూకరెడ్డి డిమాండ్ చేశారు.

ట్రిపుల్ ఐటి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఎచ్చెర్ల, శ్రీకాకుళం సిటీ

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో విద్యార్థి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక విద్యార్థులు, పోలీసులు తెలిపిన కథనం మేరకు.. గుంటూరు జిల్లా ఎటి అగ్రహారం నాలుగో లైన్‌కు చెందిన పత్తిపాటి సృజన్ (20) శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జియుకెటి) పరిధిలోని ట్రిపుల్ ఐటిలో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ట్రిపుల్ ఐటిలోని మూడో ఫ్లోర్‌లో ఉంటున్నాడు. ప్రస్తుతం మిడ్ సెమిస్టర్ పరీక్షలు జరుగుతుండడంతో మొదటి ఫ్లోర్‌లో ఉండే ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల గదికి వెళ్లి అక్కడ చదుకుంటానని చెప్పాడు. వారు పరీక్షలకు వెళ్లాక తలుపు వేసుకున్నాడు. పరీక్షలు పూర్తయ్యాక జూనియర్ విద్యార్థులు గదికి వచ్చి తలుపు కొట్టినా స్పందించకపోవడంతో, కిటికీలు తెరిచి చూసేరికి సృజన్ ఫ్యాన్‌కి వేలాడుతున్నాడు. విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో తలుపులు పగులగొట్టి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి విద్యార్థి కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ట్రిపుల్ ఐటి డైరెక్టర్ కెవిజిడి బాలాజీ, ఎఒ మునిరామకృష్ణ, సిఐ అవతారం, ఎస్ఐ సందీప్‌కుమార్ రిమ్స్‌లో మృతదేహాన్ని, అనంతరం క్యాంపస్‌లో ఉరి వేసుకున్న గదిని పరిశీలించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు క్యాంపస్‌ను పరిశీలించి తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతుండడం వల్లే మనస్తాపంతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటాడని భావిస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ : మంత్రి డోలా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి యువతకు యుపిపిఎస్‌సి (సివిల్స్) పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 340 మంది ఎస్‌సి, ఎస్‌టి యువతకు సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో డిసెంబరు 10 నుంచి వచ్చే ఏప్రిల్ 10 వరకూ, 4 నెలల శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వు చేయనున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని మంత్రి తెలిపారు.

HDFC BANK
We understand your world

నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబై-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబై-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ ఫోలియో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు బహిరంగ నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంకు") యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ ఒప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి **20 నవంబరు, 2025**న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించాలని/డిస్పోజ్ చేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీతల పేరు	10 నవంబరు, 2025 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు తేది
1	XXXXXXXXXX9677	బి.రమణరాజు	7,17,445.30	11-11-2025
2	XXXXXXXXXX4528	రామకృష్ణ మైలపల్లి	34,634.83	11-11-2025
3	XXXXXXXXXX4141	లలిత కుర్ర	45,400.91	11-11-2025
4	XXXXXXXXXX7403	ఐ. మురళీ చంద్రన్	6,99,664.00	11-11-2025
5	XXXXXXXXXX3598	త్రినాథ్ సిగడం	9,65,892.08	11-11-2025
6	XXXXXXXXXX3864	యమ్మనూరు గీతాంజలి	9,53,880.09	11-11-2025
7	XXXXXXXXXX9265	టి.గుణ ప్రసాద్	2,57,756.00	11-11-2025
8	XXXXXXXXXX5341	పూజారి అనసూయ	1,01,952.82	11-11-2025
9	XXXXXXXXXX4370	పూజారి తరుణ్	1,82,561.00	11-11-2025
10	XXXXXXXXXX3943	శేఖర్ గుండల	2,51,238.57	11-11-2025
11	XXXXXXXXXX7099	నియోటియ అంకిత్	2,80,428.96	11-11-2025
12	XXXXXXXXXX3590	మాకినేని అశోక్ చక్రవర్తి	4,89,134.82	11-11-2025
13	XXXXXXXXXX3395	కొర్రు నరేష్ కుమార్ రెడ్డి	10,07,942.00	11-11-2025
14	XXXXXXXXXX6663	లోకేష్ కుమార్ కొంజేటి	4,84,586.41	11-11-2025
15	XXXXXXXXXX7161	సాగి నారాయణ రాజు	10,03,978.33	11-11-2025
16	XXXXXXXXXX2891	ఎమ్.గౌస్ మొహిద్దీన్	1,21,955.82	11-11-2025
17	XXXXXXXXXX9982	మల్లూరి పోలరాజు	5,12,234.06	11-11-2025

తేది : 13.11.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

కౌలు రైతులకు రూ.2 లక్షలు హామీ లేని రుణాలు

- 'రాయబారం'లో ఏపి కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కౌలు రైతులకు ఎటువంటి హామీ లేకుండా రూ.2 లక్షల రుణాన్ని అందజేయాలని, రైతు మిత్ర జాయింట్ లయబులిటీ గ్రూపులు (జెఎల్‌జి) పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం.. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు)ను డిమాండ్ చేసింది. విజయవాడలోని నాబార్డు రాష్ట్ర కార్యాలయం వద్ద కౌలు రైతులతో సామూహిక రాయబారం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో కౌలు రైతులకు బ్యాంకులు రుణాలిచ్చే సమయంలో రిజర్వు బ్యాంకు నియమాలను పాటించడం లేదన్నారు. కేవలం రూ.50 వేల నుంచి రూ.లక్ష లోపు రుణాలిస్తున్నారని తెలిపారు.

దీనివల్ల కౌలు రైతులు వ్యవసాయ ఖర్చుల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీల భారాన్ని మోస్తున్నారని చెప్పారు. ఈ అప్పుల భారం నుంచి బయటపడలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి నుంచి కౌలు రైతులు బయట పడాలంటే రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు ప్రతి కౌలు రైతుకు రూ.2 లక్షల మేర బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా నాబార్డు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నాబార్డు అధికారులకు వినతిప్రతాన్ని అందజేశారు. జెఎల్‌జి గ్రూపులు ఏర్పాటులో నాబార్డు కీలకపాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం ఈ గ్రూపులను పునరుద్ధరించి రుణాలు మంజూరు చేయడంతోపాటు, రుణ పరిమితిని పెంచాలని, కొత్త గ్రూపులు ఏర్పాటుకు అవకాశం ఇచ్చి గ్రూపులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా నాబార్డు సిజిఎం గోపాల్, ఎజిఎం ఎంఎస్ఆర్ మూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో అంశాలను పరిశీలించి పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

రుణాల మంజూరులో సమస్యలు ఉన్న వారి వివరాలను అందజేస్తే ఆయా శాఖలకు పంపి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి రంగారావు, సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచి మాతంగి ఆంజనేయులు, సురేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో ఫుడ్ పాయిజన్

- ఆస్పత్రిలో చేరిన ఆరుగురు బాధితులు

ప్రజాశక్తి - బొబ్బిలి

విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలోని గొల్లపల్లిలో ఫుడ్‌పాయిజన్‌తో ఆరుగురు ఆస్పత్రి పాలయ్యారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గొల్లపల్లిలోని దళిత కాలనీలో ఆదివారం రాత్రి భవానీ స్వాములు పడిపూజ నిర్వహించి భోజనాలు పెట్టారు. ఆ ఆహారం కలుషితం కావడంతో మూడురోజులుగా ఆరుగురు వాంతులు, విరేచనాల బారిన పడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో కోరపు రామకృష్ణ, రెయ్యి రామకృష్ణ, రెయ్యి మహేష్, తొంప తామేశ్వరి ఉన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఎన్.సన్యాసిరావు, డి.మోహన్ చికిత్స పొందుతున్నారు. వీరంతా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న అధికారులు గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులు చేపట్టారు. కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు.

మొంథాతో ప్రభుత్వాస్పత్రులకు రూ.13.13 కోట్ల నష్టం

- మంత్రికి వివరాలు అందచేసిన అధికారులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభుత్వాస్పత్రులకు రూ.13.13 కోట్ల నష్టం జరిగిందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆ శాఖ అధికారులు తాత్కాలిక ప్రతిపాదనలు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 ప్రభుత్వాస్పత్రుల భవనాలు దెబ్బతిన్నాయని బుధవారం ఆయనకు వివరాలు అందించారు. ఉప ఆరోగ్య కేంద్రాలు నుంచి బోధనాస్పత్రుల వరకు కలిపి 40 చోట్ల భవన నిర్మాణాలు దెబ్బతిన్నాయని ఇంజినీర్లు గుర్తించారని తెలిపారు. ముఖ్యంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న 14 ఆస్పత్రుల భవనాలకు మరమ్మతులు చేసేందుకు రూ.9.54 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు వివరించారు.

విశాఖపట్నం జిల్లాలో 13 ఆస్పత్రులకు రూ.1.64 కోట్లు, చిత్తూరు జిల్లాలో 6 ఆస్పత్రులకు రూ.88.25 లక్షలు, విజయనగరం జిల్లాలో దెబ్బతిన్న మూడు ఆస్పత్రుల భవన నిర్మాణాల మరమ్మతులు చేసేందుకు రూ.77 లక్షల చొప్పున అవసరమని తాత్కాలిక ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఈ నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపినట్లు వివరించారు.

పిపిపి విధానంపై అసంబద్ధ రాజకీయం : మంత్రి సత్యకుమార్

కల్తీ మద్యం, తిరుపతి లడ్డూ, భారీ అవినీతి ఆరోపణలతో నిండా మునిగిన మాజీ సిఎం వైఎస్ జగన్ వైద్య కళాశాలల పిపిపి విధానంపై దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజును సగం సీట్లకు రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయించి, ఇప్పుడు విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ వైసిపి కార్యకర్తల్ని రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారని పేర్కొన్నారు.

ఉన్నత విద్య గొప్పఆస్తి

ఆర్‌యు స్నాతకోత్సవంలో విద్యార్థినికి గోల్డ్‌మెడల్ అందజేస్తున్న గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్

- రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్
- 75 మందికి బంగారు పతకాలు ప్రదానం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉన్నత విద్య గొప్ప ఆస్తి అని గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. భారతదేశం వంటి దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు ఉన్న చోట ఉన్నత విద్య గొప్ప ఫలితాలను అందిస్తుందని చెప్పారు. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి ద్వారా ఆర్థిక వృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవాన్ని బుధవారం యూనివర్సిటీ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి నైపుణ్యాలు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని తెలిపారు. వృత్తి విద్యతో సహా ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తిని 2035 నాటికి 50 శాతానికి పెంచడం జాతీయ విద్యా విధానం లక్ష్యమని తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ కొత్త ద్వారాలను తెరుస్తుందని,

సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి సాధనాలను అందిస్తుందని, ఇది విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని వివరించారు. తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్నాతకోత్సవంలో 75 మందికి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఎఎం గ్రీన్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, శాస్త్రవేత్త ఎస్ఎస్‌వి రామకుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి వెంకట బసవరావు యూనివర్సిటీ నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం ఎ క్యాంప్ మాంటిస్సోరి పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు గవర్నర్ హాజరయ్యారు. స్నాతకోత్సవంలో ఏపి ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తి, ఎంపి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్‌పి విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద తేది: **20-11-2025**, మ॥ గం॥ **03:30** ని॥ల నుండి వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం
1	75965913	చీపుల్ల మధు	160500	విశాఖపట్నం (0050) బ్రాంచ్ - పొట్లూరి క్యాసిల్, 1వ అంతస్తు, రేమండ్ షో రూమ్ పైన, 48-14-9, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016
2	75997608	చీపుల్ల మధు	131900	
3	75700505	లక్ష్మీ నరసింహారావు కొత్తమాసు	458400	ఒంగోలు (1023) - డోర్ నెం 31-1-67, A R N కాంప్లెక్స్, కర్నూలు రోడ్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001
4	4000475108	బత్తల మహేష్	51000	
5	75263265	అవనిగడ్డ రాంబాబు	691800	ఏలూరు రోడ్ - విజయవాడ (1456) - 30-22-43, బ్లాక్ నెం-13, విజేత హాస్పిటల్ దగ్గర, దుర్గా అగ్రహారం, ఏలూరు రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008
6	4000597120	దర్మాన జోగారావు	373000	కాశీబుగ్గ (1623) - 12-2-179/B, K.T.రోడ్, కాశీబుగ్గ, ఆంధ్రప్రదేశ్-532222
7	75857579	శీలం కోనిరెడ్డి	162000	ఆళ్లగడ్డ(1938) బ్రాంచ్ - డోర్ నం.8-1-63, T.B రోడ్, ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్-518543
8	75903659	నాగెళ్ల పవన మూర్తి	122000	
9	75636605	పెద్దులపల్లి నరసింహులు	171000	బద్వేల్ (2275) బ్రాంచ్ - డోర్ నం.8-3-34, మైదుకూరు రోడ్, M.V.పల్లి, గోపవరం మండలం, బద్వేల్, ఆంధ్రప్రదేశ్-516227
10	74222859	చెన్నుపల్లి డేవిడ్ రాజు	129300	జగ్గయ్యపేట (2367) - D.No. 6-836/4, రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా, శ్రీ చైతన్య స్కూల్ క్రింద, కోదాడ్ రోడ్, జగ్గయ్యపేట, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521175
11	73701903	పి లక్ష్మీ నారాయణ	750000	మార్కాపూర్ (2381) - గ్రౌండ్ ఫ్లోర్, 1 202 P, సందుపేట్ రోడ్, Eb ఆఫీసు ఎదురుగా, మార్కాపూర్, ఆంధ్రప్రదేశ్-523316
12	75745427	మాటూరి ఆనంద్ బాబు	20500	చీరాల (2392) బ్రాంచ్ - డోర్ నెం 13-11-10, పాలిమెర రోడ్, M M R కాంప్లెక్స్, చీరాల, ఆంధ్రప్రదేశ్-523157
13	73671214	కారుమంచి మస్తాన్‌వలి	36000	యెమ్మిగనూరు (2438) - డి నెం: 2112,1/2112, సైట్ నెం: 432, 433, వీవర్స్ కాలనీ, యెమ్మిగనూరు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518360
14	75919786	అంకిత సిన్హా	211000	K T రోడ్-తిరుపతి (2703) బ్రాంచ్ - 6-1-69C, K T రోడ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501
15	75563904	సూరేపల్లి జంపయ్య	216000	కోడూరు (2911) - D No 7/546/5, R S రోడ్, రైల్వే కోడూరు, అన్నమయ జిల్లా, కోడూరు, ఆంధ్రప్రదేశ్-516101
16	75632822	నెల్లూరు చందు	144900	తడ (3955) - D. No. 12-45 (Old), D. No.12-54 (New), GNT రోడ్ (హైవే), తడ, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్-524401
17	75968790	షేక్ నూర్ బాషా	128000	బనగానపల్లె (4088) బ్రాంచ్ - # 8-291-40, సర్వే నెం.15, మెయిన్ రోడ్, RTC బస్టాండ్ దగ్గర, బనగానపల్లె, ఆంధ్రప్రదేశ్-518124
18	75927811	పెళ్లూరి హరికృష్ణ	58000	సి క్యాంప్ సెంటర్ కర్నూల్ (4159) - సాయి దుర్గా కాంప్లెక్స్, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, సి క్యాంప్ సెంటర్, మాధవి నగర్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518004
19	75762936	మంథా గోవర్ధన్ గోపి	50000	
20	73673987	దక్కా మల్లికార్జున	81625	ఆత్మకూర్ (4300) - V R కాంప్లెక్స్, 1వ అంతస్తు, మున్సిపల్ బస్టాండ్ స్టాప్, ఆత్మకూర్, నెల్లూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్-524322
21	75510396	పెండ్యాల మల్లిక	456700	అన్నవరం దేవస్థానం (5140) - గ్రౌండ్ ఫ్లోర్, 2-139, బుర్ర కథా మాస్టర్, మెయిన్ రోడ్, అన్నవరం, జిల్లా. తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533406
22	75774352	గోకేటి వెంకటసుభాష్ చంద్రమౌళి	164000	అశోక్ నగర్ కాకినాడ (6333) - గ్రౌండ్ ఫ్లోర్, H.No.65-1-3, నరసన్న నగర్, రెవెన్యూ వార్డ్ నం: 29, కరణంగారి జంక్షన్, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533003
23	75898665	గోకేటి వెంకటసుభాష్ చంద్రమౌళి	122000	
24	75981660	షేక్ చాంద్ బాషా	248000	వెంకట రమణ కాలనీ కర్నూల్ (7055) - గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.34, R.S.నెం.87/1, 87/3P, వార్డ్ నెం. 45, D.No.45/203-A/57, వెంకట రమణ కాలనీ, మెయిన్ రోడ్, కర్నూల్ మున్సిపాల్ కార్పొరేషన్. కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518004
25	74081800	దారా ధనలక్ష్మి	372000	మోరంపూడి JN రాజమండ్రి (8219) - H.No: 78-2-2, ప్లాట్ నెం:105/P, బ్లాక్ నం:111, పాత శ్యామలాంబ టెంపుల్ రోడ్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533101
26	73966117	మల్లికార్జునరావు గ్రంధిశిల	206000	శ్రీశైలం(8689) బ్రాంచ్ - షాప్ నెం: 44 నుండి 49, 1వ అంతస్తు, శ్రీ సిద్ధ రామప్ప షాపింగ్ కాంప్లెక్స్, శ్రీశైలం, జిల్లా కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518101
27	75178101	ఏకభక్తుల శివసాయి	202600	

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. వేలం విలువ మునుపటి రోజు **IBJA** (ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్) ప్రకారం బంగారం ముగింపు ధరపై ఆధారపడి ఉంటుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-11-2025
అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

మస్కట్‌లో సిక్కోలు యువతి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - ఆమదాలవలస

నాగమణి (ఫైల్)

శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం వెదుళ్లవలసకు చెందిన సవలాపురపు నాగమణి (25) మస్కట్‌లో అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జీవనోపాధి కోసం నాలుగేళ్ల కిందట నాగమణి మస్కట్ వెళ్లారు. కొంతకాలం క్రితం మస్కట్ నుంచి ఇంటికి తిరిగి వచ్చి నాలుగు నెలల కిందట మళ్లీ ఒక ఏజెంట్ ద్వారా అక్కడకు వెళ్లారు. ఇక్కడ చాలా ఇబ్బందులు పెడుతున్నారని, ఇంటికి తిరిగి వచ్చేస్తానని మూడు రోజుల క్రితం నాగమణి తన తల్లి సరోజకు ఫోన్‌చేసి చెప్పారు. ఆ తర్వాత ఏజెంట్ ఫోన్ చేసి మీ అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని తెలియజేశారు. తన కుమార్తె మృతిపై ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి సరోజ తీసుకువెళ్లారు. ఆయన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మాట్లాడారు. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. తన కుమార్తె మృతికి కారణాలపై దర్యాప్తు చేయించేలా ప్రభుత్వం చొరవ చూపాలని సరోజ కోరారు.

ఈక్విటీ ఫండ్స్‌లో తగ్గిన ఎంఎఫ్ పెట్టుబడులు

న్యూఢిల్లీ : భారత స్టాక్ మార్కెట్లలో చోటు చేసుకుంటున్న అస్థిరతలు మ్యూచువల్ ఫండ్స్‌పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లోనూ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ 19 శాతం తగ్గి రూ.24,691 కోట్ల పెట్టుబడులకు పరిమితమయ్యాయి. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) ఈ గణాంకాల ప్రకారం.. సెప్టెంబర్‌లో ఈక్విటీ ఫండ్స్‌లో రూ.30,422 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. బంగారం ధరల ర్యాలీ మద్దతుతో అక్టోబర్‌లో రికార్డ్ స్థాయిలో గోల్డ్ ఇటిఎఫ్‌లోకి రూ.7,743 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో గోల్డ్ ఇటిఎఫ్ నిర్వహణలోని మొత్తం ఆస్తుల విలువ మొదటిసారి రూ.1 లక్ష కోట్ల మైలురాయిని అధిగమించింది. కాగా.. గడిచిన నెలలో సిప్ ద్వారా ఈక్విటీ ఫండ్స్‌లోకి యథాతథంగా రూ.29,529 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

kotak
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 27బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూ), ముంబై - 400051
కార్పొరేట్ కార్యాలయం: కోటక్ ఇన్ఫినిటీ, బిల్డింగ్ నం 21, ఇన్ఫినిటీ పార్క్, జనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (తూ), ముంబై-400097 www.kotak.com

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేయవలసి వచ్చింది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదిన/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేది : 24-నవంబర్-2025, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం : సంబంధిత శాఖ ఆవరణాలు

ఎపిపిఎల్/ఎపిఎసి	కక్షీదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు
GLN3909963	పులకన రాధా	ఆం.ప్ర	విజయవాడ	నరసరావుపేట	362.1
GLN3889121	లక్ష్మి కుమారి దైవల	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	251.9
GLN3733783	లక్ష్మి కుమారి దైవల	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	260.1
GLN4032898	పెద్దె ఆంజనేయులు	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	176.7
GLN4002755	గుత్తికొండ బాల మురళీ కృష్ణ	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రి నగర్	146.7
GLN4041403	సైకం సత్య రాజు	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట	121.8
GLN4019271	నేలపట్ల వీర్రయ్య	ఆం.ప్ర	విజయవాడ	నందిగామ	110.7
GLN3607581	దట్ల శ్రీదేవి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	153.8
GLN4002760	గుత్తికొండ బాల మురళీ కృష్ణ	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రి నగర్	119
GLN4065248	మద్దిపాటి విజయదుర్గ	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రి నగర్	83.7
GLN3792552	కోడూరు సబ్జన్	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	106.1
GLN3807277	అల్లూరి అనురాధా	ఆం.ప్ర	విజయవాడ	దానవాయిపేట	128.1
GLN3683710	మనుపాటి సురేష్ బాబు	ఆం.ప్ర	విజయవాడ	నందిగామ	107.1
GLN4061727	దారా సుబ్రహ్మణ్యం	ఆం.ప్ర	విజయవాడ	దానవాయిపేట	74
GLN4052556	నేలపట్ల సిహెచ్ గోపయ్య	ఆం.ప్ర	విజయవాడ	నందిగామ	60
GLN4063342	బొర్రా మనోజ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	దానవాయిపేట	62.4
GLN3879466	రాజొళ్ళ రత్నాకర్ రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	56.3
GLN4047784	జె ఖాదర్ భాషా	ఆం.ప్ర	విజయవాడ	అనంతపురం	46.8
GLN3842626	జె ఖాదర్ భాషా	ఆం.ప్ర	విజయవాడ	అనంతపురం	53.6
GLN3574955	షేక్ మజీద్	ఆం.ప్ర	విజయవాడ	కడప	48.4
GLN3876410	లాల ప్రకాష్	ఆం.ప్ర	విజయవాడ	అరండల్‌పేట	38.7
GLN3811950	షేక్ ఖాజా వలి	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్ రోడ్డు	42.5
GLN3984546	చిలకల రాజ్య లక్ష్మి	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	32.7
GLN4001252	సారిపిల్లి తవిటి నాయుడు	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	27
GLN3785123	ముత్యపు శ్రీనివాస రావు	ఆం.ప్ర	విజయవాడ	దానవాయిపేట	33.6
GLN3891652	మొహమ్మద్ రియాజుద్దీన్	ఆం.ప్ర	విజయవాడ	లలితానగర్	25.59
GLN3989049	ఎర్నపాటి సుబ్బలక్ష్మమ్మ	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	25.6
GLN3825270	ఎస్ మహబూబ్ భాషా	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	17.3
GLN4067848	కుయిలంగి మోహన్ దాస్	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	17.4
GLN3781713	శ్యామ్ వెంకటేష్ మజ్జి	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	15.9
GLN3913791	జి మునేంద్రయ్య	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	17.9
GLN3981857	పొప్పొప్పు హిమ బిందు	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	12.7
GLN3794405	మురికిపుడి నాగరాజు	ఆం.ప్ర	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	13
GLN3665084	కత్తి జనారెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	విద్యానగర్	13.8
GLN3755761	కొరడా జయంతి	ఆం.ప్ర	విజయవాడ	దానవాయిపేట	10.6
GLN3924540	సైయ్యద్ అరాఫత్	ఆం.ప్ర	విజయవాడ	లలితానగర్	11.67
GLN3783787	ద్రాక్షారపు ఉమేష్	ఆం.ప్ర	విజయవాడ	అనకాపల్లి	6.3

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.
ఫోన్- 9110330228

సంపాదకీయం

ఉదారంగా స్పందించాలి

భౌగోళిక పరిస్థితుల కారణంగా రాష్ట్రం సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి. ప్రతి ఏడాది రాష్ట్రంపై తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. ఫలితంగా సూళ్లూరుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు విస్తరించిన తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నారు. ఈ ఏడాది విరుచుకుపడిన మొంథా తుపాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదే విషయాన్ని వివరించారు. తుపాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా, నష్టాన్ని నివారించలేకపోతున్నామంటూ కేంద్ర బృందానికి ఆయన చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించినప్పటికీ, పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. పైగా వాతావరణ మార్పుల కారణంగా విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షం కురవడం, వాగులు, వంకలు పొంగి అనూహ్య వరదలు చోటు చేసుకోవడం, విపరీతమైన వేగంతో గాలి వీచడం వంటి వైపరీత్యాలు సాధారణంగా మారుతున్నాయి. దీంతో నష్టం భారీగా పెరుగుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.

మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో 6,384 కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికలో వ్యవసాయం, మత్స్యకార, చేనేత, పశుసంవర్ధక రంగాలతో పాటు విద్యుత్, రహదారులు, ఇళ్లు, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బ తిన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తక్షణ సాయంగా 2,622 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, తీరప్రాంతంలో సముద్ర కోత నివారణ పనుల కోసం ఉప్పాడకు రూ.323 కోట్లు, విశాఖ సమీప ప్రాంతాలకు రూ.203 కోట్లు, శ్రీకాకుళం ప్రాంతానికి రూ.98 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. నిజానికి మొంథా తుపాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుపాను బారినపడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తుపాను కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులైనారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగి, 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టమూ ఉంది. అయితే, ప్రభుత్వం రూపొందించిన ఈ లెక్కల మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పంటల బీమా లేకపోవడంతో నష్టాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ సమయంలో తమను విస్మరిస్తున్నారంటూ కౌలు రైతులు అనేకచోట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటే నష్ట తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉంది.

గతంతో పోలిస్తే నష్టం అంచనా కోసం కేంద్ర బృంద పర్యటన ఈ సారి త్వరగా జరిగినట్లే! ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగానే స్పందించిది. అయితే, ఇదొక్కటే చాలదు. ఇల్లలకగానే పండగ కాదు. కేంద్ర బృందం పర్యటించినంత మాత్రాన నిధులు ఇచ్చినట్లు కాదు. కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి కేంద్రానికి నిజంగా ఉంటే అత్యవసర సాయం కింద ఎంతో, కొంత నిధులు ఇప్పటికే ఇచ్చి ఉండాలి. అలా జరగలేదు! ఈ నేపథ్యంలో బృందం పర్యటన తరువాతైనా కేంద్రం ఉదారంగా స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన తక్షణ సాయాన్ని వెంటనే విడుదల చేయడంతో పాటు, పూర్తిస్థాయి పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలి. హుద్‌హుద్ తుపాన్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చూసుకోవాలి. అదే సమయంలో రైతులు, కౌలురైతులతో పాటు నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే! ఆ మేరకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధపడాలి.

మహనీయుల మాట



సమాజ పరివర్తనకు, దారిద్ర్య నిర్మూలనకు, ఆకలిని అంతం చేయడానికి ఒక విప్లవాత్మక సాధనం విద్య. మనిషి వ్యక్తిత్వ వికాసం, వ్యక్తి సామర్థ్యాలను పెంచే సాధనం విద్య.
- పాలో ఫ్రీరీ,
బ్రెజిల్ విద్యావేత్త.

విశాఖ, విజయవాడ మెట్రో రైలు - ప్రజా రవాణా దుస్థితి

విశ్లేషణ

విశాఖపట్నం జనాభా ప్రస్తుతం 25 లక్షలు కాగా విజయవాడ నగర జనాభా 14 లక్షలకు చేరింది. రాష్ట్రంలో అతి పెద్ద మొదటి, రెండో నగరాలుగా ఉన్నాయి. ఇప్పుడు నిర్మాణం తలపెట్టిన మెట్రో రైలు ప్రాజెక్టు వల్ల ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లు ప్రజల ప్రయాణ కష్టాలు తీరతాయా? హైదరాబాద్ మెట్రో రైలు కేవలం 3 శాతం ప్రజల రవాణా అవసరాలను మాత్రమే తీరుస్తున్నది. ఇటీవల మెట్రో టికెట్ చార్జీలను భారీగా పెంచడంతో ప్రయాణీకులు మరింత తగ్గిపోతున్నారు. అదేగాక నేడు మెట్రోలో ఎక్కువగా మధ్య తరగతి ఆదాయ వర్గాల వారు, చదువుకున్న యువతీ యువకులు తదితరులే ప్రయాణం చేస్తున్నారు. ఎక్కువమంది బస్సులు, ఆటోలు, సొంత వాహనాల్లోనే ప్రయాణం సాగిస్తున్నారు. బస్సు చార్జీల కన్నా మెట్రో చార్జీలు రెండు రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. అందువల్ల సామాన్య, పేద వర్గాలు మెట్రోలో ప్రయాణం చేయలేకపోతున్నారు.

రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో మెట్రో రైల్ నిర్మాణానికి పూనుకుంది. ఇప్పటికే సవివర ప్రాజెక్టు రిపోర్టులు (డిపిఆర్) తయారుచేసి టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. వాస్తవానికి రాష్ట్రంలోని ఈ రెండు నగరాల్లో మెట్రో రైళ్ల నిర్మాణ ప్రతిపాదనలు గత పదేళ్ల నుండి కొనసాగుతున్నాయి. రకరకాల మెట్రో ప్రాజెక్టుల రిపోర్టులను మార్చి మార్చి తయారు చేశారు. కానీ అడుగు ముందుకు పడలేదు.

మెట్రో కారిడార్లు - నిధులు

మొదటి దశగా విశాఖపట్నంలో 46.23 కిమీ కారిడార్లు మూడు, విజయవాడలో 38.4 కిమీ కారిడార్లు రెండు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్మించాలని నిర్ణయించారు. విశాఖ మెట్రో రైలుకు రూ.11,498 కోట్లు, విజయవాడ మెట్రో రైలుకు రూ.10,118 కోట్లు వ్యయం అవుతుందని తేల్చారు. ఈ నిధులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరొక 20 శాతం చొప్పున భరించేలా, మిగిలిన 60 శాతం అంతర్జాతీయ సంస్థల నుండి రుణ రూపంలో సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు వ్యయంతో పాటు భూ సేకరణ కోసం విశాఖలో 100 ఎకరాలకు రూ.882 కోట్లు, విజయవాడలో 91 ఎకరాల కోసం రూ.1152 కోట్లు, రెండు చోట్లా మెట్రో రైల్ నిర్మాణ పనుల పర్యవేక్షణ సాంకేతిక సహకారం కోసం కన్సల్టెన్సీ సంస్థలకు రూ.401 కోట్ల ఫీజు చెల్లించనున్నారు. మొత్తంగా రెండు నగరాల్లో అన్నీ కలిపి మెట్రో రైల్ నిర్మాణం కోసం రూ.24,051 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

డా॥ బి.గంగారావు

మెట్రో నిర్మాణం పనులు (సివిల్ వర్క్) డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్, ఫ్లై ఓవర్, ఎలివేటెడ్ మెట్రోస్టేషన్లు తదితర వాటి నిర్మాణాల కోసం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం ఖర్చవుతుందని... దీనిలో విశాఖ మెట్రో రైల్‌కు రూ.4,101 కోట్లు, విజయవాడ మెట్రో రైల్‌కు రూ.3,497 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిధులను విశాఖ మెట్రోపాలిటన్ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (వి.ఎం.ఆర్.డి.ఎ) 1941 ఎకరాలు అమ్మి సేకరించాలి. ఈ భూములను ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల నుండి సేకరించి సమకూర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఏ) అమరావతి లోని భూముల అమ్మకం ద్వారా వచ్చే సొమ్ము నుండి కేటాయించాలని కోరింది. మిగిలిన 60 శాతం నిధులను మెట్రో రైలు పట్టాలు, సిగ్నల్ వ్యవస్థ, రైలు కోచ్‌లు, ఇంజిన్లు, విద్యుత్, కమర్షియల్ కాంప్లెక్సులు, పార్కింగ్ వంటి వాటికి ఖర్చు చేస్తారు. ఈ 60 శాతం అనగా రూ.12,729 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థల నుండి రుణ రూపంలో సేకరించి ప్రైవేటు సంస్థకు ఇవ్వాల్సి ఉంటుంది.

గాలికొదిలేసిన విభజ చట్టం హామీ

2014 రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టంలో విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు నిర్మాణం కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని పేర్కొనబడింది. ఏడాది లోపు ఫీజబిలిటీ నివేదికను కూడా తయారు చేసి కేంద్రానికి పంపాలని చట్టంలో ఉంది. దీని ప్రకారం మొత్తం రెండు నగరాల్లో చేపట్టే మెట్రో రైలు నిర్మాణ ప్రాజెక్ట్ వ్యయంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో భరించాల్సి ఉంటుంది. కేవలం రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం మాత్రమే నిధులు కేటాయించాల్సి ఉంటుంది. కానీ ప్రాజెక్ట్ నివేదికలు తయారు చేసి కేంద్రానికి పంపడం వరకే తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాలు పరిమితం అయ్యాయి. కేంద్ర బడ్జెట్లలో వీటికి నిధులివ్వక పోయినా నోరు మెదపలేదు. ఆ తరువాత 2017 నూతన మెట్రో రైలు విధానం అమలులోకి వచ్చిందని, ఈ విధానం వల్ల విశాఖ, విజయవాడ మెట్రో రైలు నిర్మాణం 90 శాతం నిధులు ఇవ్వటం సాధ్య పడదని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదే పదే చెప్పినా ఏమాత్రం స్పందించకుండా బిజెపి కి దాసోహం అయ్యారు. మెట్రో రైలు విషయంలోనే కాదు. విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు వంటి అనేక చట్టబద్ధ హామీల మీద కేంద్ర బిజెపి కి లొంగిపోయి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారు. ఇంకా బిజెపి తోనే పెనవేసుకుపోతున్నారు. ఇప్పటికీ ఈ రెండు నగరాల మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపలేదు. నిధులు ఇస్తానని ప్రకటన కూడా చేయలేదు.

భారత దేశంలో మెట్రో రైలు పరిస్థితి

దేశంలో తొలిసారిగా 1984లో కలకత్తాలో ఆ తరువాత 2002లో ఢిల్లీలో మెట్రో రైల్ నెట్‌వర్క్‌ను నిర్మించారు. ఈ రెండూ పూర్తిగా ప్రభుత్వ పెట్టుబడులతో నిర్మితమైనవి. జైపూర్ మెట్రో, ముంబై మోనో రైలు పూర్తిగా ఆ రాష్ట్ర ప్రభుత్వాలే సొంత నిధులతో నిర్మించాయి. ముంబై, చెన్నై, బెంగళూరు, నాగపూర్, లక్నో, కోచి, అహ్మదాబాద్ నగరాల మెట్రోలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్ మోడల్ లో ఏర్పాటు చేశారు. ఆతర్వాత చేపట్టిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం పూర్తిగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)లో చేపట్టారు. ఈ నమూనాలో కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రాజెక్ట్ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద 20 శాతం మాత్రమే నిధులు ఇస్తుంది. ఇప్పుడు ఈ మోడల్ లోనే విశాఖ, విజయవాడ రెండు నగరాల్లో చేపట్టే మెట్రోలకు 20 శాతం చొప్పున కేంద్రం నిధులిస్తుంది. 2025 ఆగస్టు నాటికి దేశంలో 23 నగరాల్లో 1,013 కిమీ పొడవైన మెట్రో రైలు నెట్‌వర్క్ ఏర్పడింది. అయితే ఎక్కువ మెట్రోలు నష్టాల్లో నడుస్తున్నాయి.

ఈ మెట్రోలలో రోజులో ప్రయాణం చేస్తారని అంచనా వేసిన ప్రయాణీకుల (రైడర్స్) సంఖ్య కంటే కేవలం 20 నుండి 30 శాతం మించి ప్రయాణం చేయడం లేదు. ఒక్క ఢిల్లీ మెట్రోలోనే అంచనాలో 47 శాతం ప్రయాణం చేస్తున్నారు. ముంబైలో 30 శాతం, బెంగళూరులో 16 శాతం, లక్నో, జైపూర్, కాన్పూర్ వంటి నగరాల మెట్రోలో కేవలం 3 నుండి 4 శాతం లోపే ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్నారు. ఇప్పుడు విశాఖ మెట్రోలో రోజుకి 5 నుండి 6 లక్షలు, విజయవాడ మెట్రోలో 4 నుండి 5 లక్షలు జనం ప్రయాణం చేస్తారని డిపిఆర్ నివేదికల్లో భారీ అతి అంచనాలు పేర్కొన్నారు.

ఇటీవలే హైదరాబాద్ నగరంలో ఉన్న మెట్రో రైలు నిర్వహణ చేయలేక, చేసిన అప్పులు తీర్చలేక చేతులెత్తేసి నిర్వహణ నుండి ఎల్ అండ్ టి సంస్థ తప్పుకుంది. దేశంలో తొలిసారిగా పిపిపి మోడల్‌లో రూ.22 వేల కోట్ల పెట్టుబడితో 2010లో హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం ఎల్ అండ్ టి చేపట్టింది. 2017లో మూడు కారిడార్లతో 69 కిమీ మేర మెట్రో సదుపాయం ప్రారంభం అయ్యింది. నిర్దేశించుకున్న ప్రాజెక్ట్ వ్యయంకు అదనంగా 70 శాతం పెరగడం, నిర్వహణకు తగిన విధంగా ఆదాయం రాకపోవడం, ప్రయాణీకులు తగినంత లేకపోవడం, తీసుకొచ్చిన అప్పులు పెరిగి 13 వేల కోట్లకు చేరాయి. ఈ పరిస్థితుల్లో మెట్రో నిర్వహణా బాధ్యత నుండి తప్పుకుంది. ఇప్పుడు ఎల్ అండ్ టి ఈక్విటీని తెలంగాణ ప్రభుత్వం టేకోవర్ చేసి నిర్వహణా బాధ్యతను తీసుకోవాల్సి వచ్చింది. రెండో దశ చేపట్టాల్సిన మెట్రో కూడా నిలిచిపోయింది. ఇప్పుడు ఇదే తరహా పిపిపి విధానాన్ని విశాఖ, విజయవాడలో కూటమి ప్రభుత్వం అమలు చేయబోతున్నది.

మెట్రోతో ప్రజా రవాణా మెరుగు పడేనా?

విశాఖపట్నం జనాభా ప్రస్తుతం 25 లక్షలు కాగా విజయవాడ నగర జనాభా 14 లక్షలకు చేరింది. రాష్ట్రంలో అతి పెద్ద మొదటి, రెండో నగరాలుగా ఉన్నాయి. ఇప్పుడు నిర్మాణం తలపెట్టిన మెట్రో రైలు ప్రాజెక్టు వల్ల ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లు ప్రజల ప్రయాణ కష్టాలు తీరతాయా? హైదరాబాద్ మెట్రో రైలు కేవలం 3 శాతం ప్రజల రవాణా అవసరాలను మాత్రమే తీరుస్తున్నది. ఇటీవల మెట్రో టికెట్ చార్జీలను భారీగా పెంచడం తో ప్రయాణీకులు మరింత తగ్గిపోతున్నారు. అదేగాక నేడు మెట్రోలో ఎక్కువగా మధ్య తరగతి ఆదాయ వర్గాల వారు, చదువుకున్న యువతీ యువకులు తదితరులే ప్రయాణం చేస్తున్నారు. ఎక్కువమంది బస్సులు, ఆటోలు, సొంత వాహనాల్లోనే ప్రయాణం సాగిస్తున్నారు. బస్సు చార్జీల కన్నా మెట్రో చార్జీలు రెండు రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. అందువల్ల సామాన్య, పేద వర్గాలు మెట్రోలో ప్రయాణం చేయలేకపోతున్నారు. కనుక మెట్రోలు నగరాల ప్రజా రవాణా సమస్యను పరిష్కరించలేవు.

రాష్ట్రంలో ప్రజా రవాణా అభివృద్ధిపై పాలకులకు సమగ్ర ప్రజా దృక్పథం లేదు. ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి తగిన విధంగా కనీస స్థాయిలో కూడా నిధులు కేటాయించడం లేదు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు కూడా నేడు 10,035 తగ్గిపోయాయి. కొత్తగా కేంద్రం నుండి వస్తున్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ పరం చేస్తున్నారు. దీంతో పట్టణ లేదా రాష్ట్ర జనాభా ప్రైవేట్, వ్యక్తిగత రవాణా మీద ఆధారపడటం పెరిగిపోతున్నది. వాస్తవంగా జాతీయ పట్టణ రవాణా విధానం-2014 ప్రకారం నగరాల్లో ప్రతి లక్ష మంది ప్రజలకు 60 బస్సులు ఉండాలి. ఈ లెక్కన విశాఖలో 1500, విజయవాడలో 840 బస్సులు ఉండాలి. ప్రస్తుతం విశాఖపట్నంలో 600, విజయవాడలో 400 ఆర్‌టిసి బస్సులు మాత్రమే ఉన్నాయి. ఇటీవల ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఉన్న బస్సుల్లో మరింత రద్దీ పెరిగిపోతున్నది. రెండు నగరాల మెట్రో రైలు నిర్మాణానికి రూ.24,051 కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు...ఈ రెండు నగరాలకు కనీసం 2వేల కోట్లు కేటాయించి నట్లయితే విశాఖకు మరో 900, విజయవాడకి 450 ఎలక్ట్రిక్ బస్సులు అదనంగా సమకూరేవి. ప్రజా రవాణా సదుపాయం మూడు రెట్లు అదనంగా పెరిగేది. దీనివల్ల ప్రైవేట్ రవాణాతో పాటు కాలుష్యం కూడా తగ్గేది.

దేశంలోను, రాష్ట్రంలోనూ నగరాల్లో రోడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. పట్టణ రోడ్ల అభివృద్ధికి చర్యలు లేవు. విశాఖపట్నం లాంటి చోట్ల నగర పరిధిలో 80 కిలోమీటర్ల పొడవునా ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు లేవంటే నగర రోడ్ల దుస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పాదచారులకు అవసరమైన ఫుట్‌పాత్‌లు లేవు. ఉన్నా అవి రకరకాల కార్యకలాపాలతో నిండిపోయి ఉంటాయి. దీంతో నగరాల్లో పాదచారులకు భద్రత కరువైంది. సైక్లింగ్‌కి అవసరమైన ప్రత్యేక లేన్లు రాష్ట్రంలోనే కాదు దేశంలో ఏనగరంలో కూడా మనకు కనిపించవు. పాలకులు నగరాల వికేంద్రీకరణ కన్నా నగర జనాభా కేంద్రీకరణ విధానాలనే అనుసరించడంతో రవాణా సమస్య నానాటికి పెరుగుతున్నది.

ప్రజా రవాణా అనేది అత్యధిక ప్రజలు ఆధారపడే ప్రజా సేవా రంగం. నగర ఆర్థిక, ప్రజల సామాజిక జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది. నయా ఉదారవాద విధానాలను అవలంబించడం మొదలెట్టాక ప్రజా రవాణా వ్యవస్థను పెద్దఎత్తున ప్రైవేటీకరిస్తున్నారు. ప్రైవేట్ పెట్టుబడిని చొప్పిస్తున్నారు. కేంద్ర పట్టణ మంత్రిత్వ శాఖ పట్టణ ప్రజా రవాణ మెరుగుదల చేసే నిధుల్లో 47 శాతం మెట్రో రైలు నిర్మాణాలకే కేటాయిస్తున్నారు. ప్రజల కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన ప్రజా రవాణా, మౌలిక సదుపాయాలను కార్పొరేట్ శక్తుల లాభాల కేంద్రంగా అతి కొద్ది మందికి ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందిస్తున్నారు. ప్రజా వనరులను కొల్లగొడుతూ సొంత ఆస్తులుగా మార్చుకుంటున్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పోకడలు తీవ్రమయ్యాయి. ఈ చర్యలు రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా రవాణా అభివృద్ధిని మరింత దెబ్బ తీయబోతున్నాయి.

/ వ్యాసకర్త సెల్ : 94900 98792 /

అవీ ఇవీ

పీపీ

ఎగ్జిట్‌కే ఎగ్జయిట్ ఎందుకో?



ఎన్నికల పోలింగ్ ముగియగానే ఇలా హడావుడి పడిపోయే బ్యాచి వుంటుంది. అసలు చాలా ముందుగానే వారు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ పేరిట తమ అభీష్టాన్ని మనపై రుద్దేందుకు చాలామంది ఎక్స్‌పర్టులు వుండనే వుంటారు. 'అబ్ కా పార్ చార్ సౌ పార్' అంటూ ఈ గ్యాంగ్ గత ఎన్నికల సమయంలో మోడీజీ 400 సీట్లతో గెలిచేసినట్టే ప్రకటించేసి పండగ చేసుకొమ్మన్నారు. తీరా బిజెపి మెజార్టీ కూడా చేరుకోలేక పరాయి మద్దతుతో బతుకుతున్నది. అయినా కుక్క తోక వంకర లాగా మళ్లీ ఎన్నికలు అనగానే ఇదే తంతు. మనుషుల్లో వుండే సహజ కుతూహలం కోసం ఏదో చేస్తే ఓకే గాని... దాన్ని అంతిమ తీర్పులాగా చెప్పుకుని ఆనందపడి పోవడం మరీ విచిత్రం. షరా మామూలుగా ఇప్పుడు బీహార్‌లోనూ అదే రిపీటవుతోంది. నిజంగా ఎవరు గెలుస్తారనేది 14వ తేదీన ఇ.వి.ఎం లు తెరచాక గానీ తెలియదు.

'ఏరా వగరుస్తున్నావు?' అంటే 'ఎల్లుండి కొండెక్కాలన్నాడ'ట వెనకటికో బుద్ధిశాలి. ట్రాజెడీ కవి కృష్ణశాస్త్రి కొంచెం బరువుగా 'తొందరపడి ఒక కోయిల ముందే కూసింది...' అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగియగానే ఇలా హడావుడి పడిపోయే బ్యాచి వుంటుంది. అసలు చాలా ముందుగానే వారు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ పేరిట తమ అభీష్టాన్ని మనపై రుద్దేందుకు చాలామంది ఎక్స్‌పర్టులు వుండనే వుంటారు. 'అబ్ కా పార్ చార్ సౌ పార్' అంటూ ఈ గ్యాంగ్ గత ఎన్నికల సమయంలో మోడీజీ 400 సీట్లతో గెలిచేసినట్టే ప్రకటించేసి పండగ చేసుకొమ్మన్నారు. తీరా బిజెపి మెజార్టీ కూడా చేరుకోలేక పరాయి మద్దతుతో బతుకుతున్నది. అయినా కుక్క తోక వంకర లాగా మళ్లీ ఎన్నికలు అనగానే ఇదే తంతు. మనుషుల్లో వుండే సహజ కుతూహలం కోసం ఏదో చేస్తే ఓకే గాని... దాన్ని అంతిమ తీర్పులాగా చెప్పుకుని ఆనందపడి పోవడం మరీ విచిత్రం. షరా మామూలుగా ఇప్పుడు బీహార్‌లోనూ అదే రిపీటవుతోంది. నిజంగా ఎవరు గెలుస్తారనేది 14వ తేదీన ఇ.వి.ఎం లు తెరిచాక గానీ తెలియదు. ఓట్ చోరీల గురించి గతంలో రాహుల్ గాంధీ ఆందోళన చేస్తే కౌంటింగ్ మాయలు కూడా చాలా వుంటాయని తేజస్వి యాదవ్ ఇప్పుడు హెచ్చరిస్తున్నారు. ఈ లోగా ఎన్‌డిఎ గెలిచేసిందని ఎగ్జిట్లులు వరసగా ప్రకటించేశాయి గాని యు.పి మాజీ సి.ఎం అఖిలేశ్ యాదవ్ వంటి వారు అదేం లేదంటున్నారు. తమాషా ఏమంటే గతసారి మూతి కాల్చుకున్న 'యాక్సిస్ మై ఇండియా, సి ఓటర్, టుడేస్ చాణక్య' వంటివి బాగా సమయం తీసుకుని ఓ రోజు తర్వాత తమ ఎగ్జిట్ ప్రకటించాయి. ఏది ఎలా వున్నా మనం 14 వరకూ ఆగడమే బెటర్.

నిఘా అంటే ఇదేనా?

దేశ సార్వభౌమత్వానికి వైవిధ్య సంస్కృతికి నిదర్శనంగా అలరారే ఎర్రకోట సమీపంలోనే భయానకమైన కారు పేలుడు అందరినీ కలచి వేసింది. అంతర్జాతీయంగానూ చర్చకు కారణమైంది. ఎప్పటిలాగే హోం మంత్రి అమిత్‌షా అక్కడ పర్యటించి ఆదేశాలిచ్చారు. ప్రధాని మోడీ ఎక్కడో భూటాన్‌లో వుండి కుట్రలు సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. సమీక్షలు, దరాప్తు ఏరాట్లు జరిగిపోతున్నాయి. ఇవన్నీ అవసరమే గానీ అన్నిటినీ మించిన పెద్ద డౌటనుమానం దేశ ప్రజలను పట్టి పీడిస్తున్నది. హైదరాబాద్, ఫరీదాబాద్, జమ్ముకాశ్మీర్ ఇలా చాలా చోట్ల కొందరిని పట్టుకున్నట్టు వారి దగ్గర అనుమానాస్పద ఆధారాలు దొరికినట్టు గత మూడు నాలుగు రోజులుగా హడావుడి జరిగింది. వారి పేర్లు, వివరాలు కూడా వచ్చాయి. అయినా సరే నవంబరు 10 రాత్రి అంటే 11వ తేదీ బీహార్ ఎన్నికలకు ముందు ఈ భయానక విస్ఫోటనం జరిగిపోయింది. పట్టుబడిన వారికీ ఫరీదాబాద్ సహా వివిధ చోట్ల దొరికిన ఆధారాలకు ఏవో లింకులు కనిపిస్తున్నాయి. పైగా పేలిపోయిన వాహనం, వాడిన సామగ్రి అన్నీ రెండేళ్లుగా సేకరిస్తున్నట్టు నిందితులు చెబుతున్నారు. ఇక ఆ కారు కీలకమైన కన్నాట్ ప్లేస్ చుట్టు పక్కల చక్కర్లు కొడుతూనే వచ్చిందట. పేలుడుకు ముందు కూడా సిగ్నల్ దగ్గర స్లోమోషన్‌లో నడిచింది. ముందస్తుగా సేకరించిన నిఘా ఏమైంది? కనీసం ప్రమాదకర పదార్థాలతో విఐపి ఏరియాలో ప్రాణాంతకంగా సంచరించిన కారును పట్టుకోలేకపోయామంటే మన నిఘా వ్యవస్థ ఎలా పని చేస్తున్నట్టు? పహల్గాం నుంచి ఎర్రకోట వరకూ ఇదే ప్రశ్న. దేశ భద్రత కోసం ఈ ప్రశ్నలు వేస్తే వెంటనే మనం దేశాన్ని అవమానించాం అంటారేమో కదా?

ఎందుకీ డొంక తిరుగుడు?

తీపి పూసిన చేదు మాత్రల్లా కఠోర వాస్తవాలను మింగించి కనికట్టు చేయడం పాలకులకు వెన్నతో పెట్టిన విద్య. ఈ విషయంలో వారికి తోడుగా మీడియా నిపుణులు, అద్దె మేధలూ, ప్రచారప్రకాండులు వుండనే వుంటారు. తిమ్మిని బొమ్మిని చేసినట్టు అటూ ఇటూ తిప్పి తిప్పి చెప్పి తికమక పెడుతుంటారు. బుధవారం పత్రికలలో ఒక కథనం ప్రముఖంగా వచ్చింది. ఎ.ఐ అనే ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అంటే కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాలు ఉఫ్ మని ఎగిరిపోవడం చూస్తున్నాం. పెద్ద పెద్ద ఐ.టి కంపెనీలు వేల సంఖ్యన తీసేస్తామని నోటీసులు కూడా ఇవ్వడమేగాక ఇంటి దారి చూపిస్తున్నాయి కూడా. ఎ.ఐ వచ్చినా సరిపోదు, అధునాతన నైపుణ్యం వుంటేనే కొనసాగిస్తామని సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారే తాఖీదులు ఇచ్చేశారు. ఈ సమయంలో పైన చెప్పిన నివేదిక 'మమా' (మసిపూసి మారేడుకాయ చేయడం) చేసేందుకు నానా తంటాలు పడింది. భారత దేశంలో ఐ.టి నైపుణ్యం ఎక్కువ గనక ఉద్యోగార్హత (ఎంప్లాయబిలిటీ) కూడా పెరిగిందని మురిపించేందుకు ప్రయత్నించింది. 2025తో పోలిస్తే 2026లతో ఇది రెండున్నర శాతం పెరిగిందట, ఏమంటే ఐ.టి, ఎ.ఐ రంగాలలో తీసుకోదగిన వారు భారతీయులలో ఎక్కువట. పిచ్చి కుదిరింది తలకు రోకలి చుట్టమనడం అంటే ఇదే. వున్న వాళ్లనే తీసేస్తుంటే వీరిని తీసుకునేదెవరన్నది ఒక ప్రశ్న. ఎ.ఐ కోసం వీరిని తీసుకున్నా అది మొత్తంగా ఉద్యోగాలను మరింత తగ్గించేందుకు దారితీస్తుంది కదా. ఎందుకంటే ఏడాదిలో చేసే క్యాలిక్యులేషన్లు సెకన్లలో చేసేస్తుంటే సిబ్బంది తగ్గదా? వారి ఉపాధి కాపాడాలనే బాధ్యత కార్పొరేట్లకు ఏముంటుంది? ఈ డొంక తిరుగుడునే అసలైన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అనాలి మరి.

అమాత్యమణి అర్ధరాత్రి దిద్దుబాటు?

'అడుసు తొక్కనేల, కాలు కడగనేల' అంటారు కదా.. అందులోనూ అర్ధరాత్రి కాలు కడుక్కోవడమంటే? అదీ అక్షరాలా అమాత్య పదవిలో వారికి ఆ పరిస్థితి వస్తే..? తెలంగాణ మంత్రి కొండా సురేఖ విషయంలో అదే జరిగింది. ఏడాది కిందట నోరు జారి అక్కినేని నాగార్జున కుటుంబాన్ని (విడాకులు తీసుకుని వెళ్లిపోయిన సమంతతో సహా) ఘోరంగా కించపర్చే వ్యాఖ్యలు చేసిన సురేఖ మొన్నటి అర్ధరాత్రి వాటిని ఉపసంహరించుకుంటూ ట్వీట్ పెట్టారు. నాగార్జున ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేసిన సమయంలో జరిగిన వివాదం నేపథ్యంలో సురేఖ కెటిఆర్‌ను అంటున్నాననుకుని అనుచిత వ్యాఖ్యలు చేశారు గాని అవి ఏ ఒక్కరికన్నా సమంత వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసేవిగా వున్నాయి. నాగార్జున కుటుంబం ప్రతిష్టకు భంగం కలిగించేలా వున్నాయని కేసు వేశారు. అయినా మంత్రి తన మాటల్లో తప్పు లేదని వాదించుకుంటూ వచ్చారు. ఒక దశలో ఎదురు దాడి చేశారు. ఎట్టకేలకు ఆలస్యంగా అనివార్యంగా వాటిని వెనక్కు తీసుకున్నారు. ఇందుకు లీగల్ పొలిటికల్ కారణాలేమైనా వుండొచ్చుగాని మంచిదే కదా. బెటర్ లేట్ దేన్ నెవర్ అన్నారు పెద్దలు. అన్నట్టు సహచర మంత్రిపైనా ఆఖరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన కూడా ఆమె కుటుంబ సభ్యులు చేసిన అవాంఛనీయ వ్యాఖ్యలకు కూడా ఇటీవలే క్షమాపణలు చెప్పారని గుర్తు చేసుకోవాలి.

కవిత్వం

దారికాస్తోన్న మృత్యువు!

రహదార్లు రాక్షసదార్లయి
నెత్తుటి చారికలతో
మృత్యుగీతమాలపిస్తుంటే
ప్రాణాలు గాల్లో దీపాలై
ప్రయాణాలు ప్రమాదాలై
గమ్యాలు గగనానికి చేరుతున్నాయి!
రోడ్డెక్కితే యమపాశానికి చిక్కిన
లెక్కల్లోకెక్కుతున్న వేళ
ఎటు చూసినా వేగమే
ముసుగేసుకొన్న మృత్యువై
మరణ మృదంగమాలపిస్తూ
చోదకుడి బుద్ధి ఏమార్చి
దుర్బుద్ధి పుట్టించి
మృత్యువుకి మధ్యవర్తిత్వం నడుపుతోంది!
రోడ్ల నాణ్యత లేమి నరకానికి గేట్లు
బార్లా తెరుస్తోంటే
వైశాల్యత లేమి ప్రమాదాలకు
ఘనమైన ఆహ్వానం పలుకుతోంది
ఆక్రమణలు అతిక్రమణలు
అంతు చూస్తేగానీ ఆగనంటున్నాయ్
సుశిక్షితుడు కాని చోదకుడి చేతిలో చక్రం
అమాయకుల బ్రతుకు బండి బండలు చేస్తోంటే
ప్రమాదానికి తలొగ్గే వాహనాలు
ఊపిరి తీసే కార్యక్రమానికి
ఊతకర్రలవుతున్నాయ్
వెరశి రాదారి వైకుంఠపాళీలో
బతుకులు గుడ్డి గవ్వల్లా తిరగబడి
పాము నోట్లో పడి పాతాళానికి
జారిపోతున్నాయ్!!

- భీమవరపు పురుషోత్తమ్,
రాజమండ్రి,
సెల్ : 9949800253

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

రాజధానిలో భారీగా భూ కేటాయింపులు

- కొత్తగా 11 సంస్థలకు 49.50 ఎకరాలు
- ఎనిమిది ప్రభుత్వ సంస్థలకు 12.66 ఎకరాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలో కొత్తగా 11 సంస్థలకు భూములు కేటాయించారు. ఈ మేరకు బుధవారం పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. వీటిల్లో బాలిజ్ ఉడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు నాలుగు ఎకరాలు ఎకరం రూ.50 లక్షల చొప్పున ఫ్రీ హోల్డ్ పద్ధతిలో కేటాయించారు. శాంక్తా మారియా ఇంటర్నేషనల్ స్కూల్‌కు 7.97 ఎకరాలు ఎకరా రూ.50 లక్షల చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇచ్చారు. సిబిఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌కు 15 ఎకరాలు 60 సంవత్సరాల లీజుకు ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయింపులు జరిపారు. కాగ్‌కు 12 ఎకరాలు భూమిని ఎకరా రూ.4.1 కోట్లకు కేటాయించారు. ఎన్‌టిపిసికి 1.50 ఎకరాలు ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయించారు. జ్యుడీషియల్ అకాడమీకి 5 ఎకరాలు 60 ఏళ్ల ఎకరానికి రూపాయి అద్దె చొప్పున లీజుకు ఇవ్వనున్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు 40 సెంట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకుకు 40 సెంట్లు, [illegible] అకాడమీకి ఐదు ఎకరాలు, ఐబిఐడికి 40 సెంట్లు, ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె నిర్ణయించారు. మొత్తం 49.50 ఎకరాలు కొత్తగా కేటాయింపులు జరిపారు. అలాగే ఆరు సంస్థలకు గతంలో కేటాయించిన 42.30 ఎకరాలకు స్వల్ప మార్పులు చేశారు. వీటిల్లో ఇండస్ ఇంటర్నేషనల్ అకాడమీకి 8 ఎకరాలు ఎకరం రూ.50 లక్షలు చొప్పున ఫ్రీహోల్డ్ పద్ధతిలో కేటాయించారు. అలాగే బిపిసిఎల్‌కు గతంలో 40 సెంట్లు కేటాయించగా దాన్ని 1.34 సెంట్లకు పెంచారు. నామినల్ అద్దెకు 60 ఏళ్లకు ఇచ్చారు. ఐఆర్‌సిటిసికి గతంలో ఎకరం కేటాయించగా దాన్ని రెండు ఎకరాలు పెంచారు. ఎపిహెచ్‌ఆర్‌డిఐకి గతంలో 24.94 ఎకరాలు ఇవ్వగా ప్రస్తుతం 10 ఎకరాలకు తగ్గించారు. గ్లేవియర్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు గతంలో 50 ఎకరాలు కేటాయించారు. ప్రస్తుతం మరో 11.79 ఎకరాలు అదనంగా కేటాయించి ఎకరం రూ.50 లక్షలు చొప్పున ఫ్రీహోల్డ్ కింద ఇచ్చారు. హడ్కోకు గతంలో ఎనిమిది ఎకరాలు ఇచ్చి ప్రస్తుతం మరో 1.17 ఎకరాలు కలిపారు. ఎకరం నాలుగు కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇవ్వాలని నిర్ణయించారు. పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ఇళ్ల స్థలాల కోసం 12.66 ఎకరాల కేటాయింపుల్లో మార్పులు చేర్పులు జరిపారు. గతంలో ప్యాబ్‌కు 2.60 ఎకరాలు కేటాయించగా దాన్ని 2.20 ఎకరాలకు తగ్గించారు. ఎస్‌బిఐకి గతంలో 50 సెంట్లు ఇచ్చారు. దాన్ని 2.05 ఎకరాలు పెంచారు. ఆర్‌బిఐకి గతంలో ఆరు ఎకరాలు ఇచ్చి ఇప్పుడు మరో 4.04 ఎకరాలు పెంచారు. బ్యాంక్ ఆఫ్ బరోడాకు 1.15 ఎకరాలు, కెనరా బ్యాంకుకు గతంలో 1.50 ఎకరాలు ఇచ్చి దాన్ని 80 సెంట్లకు కుదించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాకు గతంలో రెండు ఎకరాలు ఇచ్చారు, దాన్ని 80 సెంట్లకు తగ్గించారు. బిపిసిఎల్‌కు 1.10 ఎకరాలు(గతంలో 2ఎకరాలు) ఇచ్చారు. ఎల్ఐసికి గతంలో ఏడు ఎకరాలు ఇచ్చి ఇప్పుడు 50 సెంట్లకు కుదించారు. ఈ భూములన్నీ కూడా ఎకరం 4.1 కోట్ల ప్రీమియం కింద ఎకరానికి ఒక రూపాయి అద్దె కేటాయించారు.

పలు సంస్థలకు స్థలాలు మార్పు

అమరావతిలో 2014–19 మధ్య భూములు కేటాయించిన పలు సంస్థలకు మార్పులు చేశారు. గతంలో డిపిఎ స్కూల్‌కు అబ్బురాజుపాలెంలో మూడు ఎకరాలు ఎకరం రూ.50 లక్షల చొప్పున ఫ్రీహోల్డ్‌లో ఇచ్చారు. దాన్ని నెక్కల్లుకు మార్చారు. ఎపిఐఐసికి అనంతవరంలో 50సెంట్లు, వెలగపూడిలో 60 సెంట్లు ఇచ్చారు.

వాటిని నేలపాడు, ఐనవోలుకు మార్చారు. ఎకరం నాలుగు కోట్లు చొప్పున ఇవ్వనున్నారు. కాంధారి హోటల్స్‌కు తుళ్లూరులో ఎకరం భూమిని(సర్వే 185) రూ.1.50 కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్‌లో కేటాయించారు. కిసారా(గతంలో స్వగత హోటల్స్)కు మందడంలో 1.50 ఎకరాల భూమిని ఎకరం రూ.1.50 కోట్లకు ఫ్రీహోల్డ్ పద్ధతిలో ఇచ్చారు. పబ్లిక్ లైబ్రరీ డిపార్టుమెంటుకు గతంలో ఇచ్చిన దాన్ని 6.19 ఎకరాలకు పెంచారు. జీవన స్కూల్స్ ఎకరం 50 లక్షల చొప్పున నాలుగు ఎకరాలు ఇచ్చారు. ఇదే సంస్థలకు గతంలో మొత్తంగా 13.1 ఎకరాలు కేటాయించగా కొత్తగా మార్పుల్లో అది 16.19 ఎకరాలకు పెరిగింది.

పెద్దిరెడ్డి కుటుంబానికి
అటవీ భూములెలా వచ్చాయ్?

- ఆక్రమించిన వారి వివరాలు వెబ్‌సైట్‌లో వెల్లడించాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి మంగళంపేట అడవి మధ్యలో ఉన్న భూమి వారసత్వంగా ఎలా వచ్చిందో తెలుసుకోవాలని ఆ శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ భూమి ఎప్పుడు చేతులు మారింది? దీనిలో ఎవరి పాత్ర ఎంత అనే దానిపై నివేదికలు తయారు చేయాలని చెప్పారు. పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల చేతిలో ఉన్న అటవీ భూములపై పవన్‌కల్యాణ్ బుధవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటవీ భూములను ఆక్రమించిన వారు, చట్టాన్ని ఉల్లంఘించి అతిక్రమణలకు పాల్పడిన వారు కచ్చితంగా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల అఫిడవిట్‌లో అటవీ భూముల గురించి తప్పుడు సమాచారం అందించారనే అంశం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని న్యాయ నిపుణుల సలహా ప్రకారం ముందుకెళ్లాలని ఆదేశించారు. అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలు శాఖ వెబ్‌సైట్‌లో వెల్లడించాలని, ఈ దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత అటవీ ఆస్తి ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుతం సదరు కేసులు ఏ స్థితిలో ఉన్నాయో ప్రజలకు తెలియాలన్నారు.

విద్యాదాఘాతంతో లారీ టైర్లు దగ్ధం

- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

విద్యుదాఘాతంతో లారీ టైర్లు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. పార్వతీపురం పట్టణంలో బుధవారం లారీపై జెసిబిని తరలిస్తున్నారు. ఆ సమయంలో విద్యుత్ తీగలు తగిలి షార్ట్‌సర్క్యూట్ కావడంతో లారీ టైర్లు దగ్ధమయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే శ్రీచైతన్య స్కూల్ పాఠశాల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. రహదారిపై ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

కాలిపోతున్న లారీ టైర్లు

వరహాలగెడ్డ భూమి చుట్టూ ట్రెంచ్

- 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

జెసిబితో ట్రెంచ్ తవ్విస్తున్న అధికారులు

ప్రజాశక్తి- పార్వతీపురం

పట్టణ నడిబొడ్డున ఉన్న వరహాల గెడ్డ స్థలం చుట్టూ రెవెన్యూ, మున్సిపల్ అధికారులు బుధవారం ట్రెంచ్ కట్ చేసి హద్దులు నిర్ణయించారు. తహశీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజు, సర్వే శాఖ అధికారులు సర్వే నెంబర్ 410లో ఉన్న వరహాల గెడ్డ స్థలాన్ని పరిశీలించారు. ఆ స్థలానికి హద్దులు నిర్ణయించారు. గత నెలలో ఈ స్థలంతో కలిపి 411-9లో ఉన్న జిరాయితీ స్థలంగా చూపించిన వ్యాపారి మొత్తం స్థలాన్ని విక్రయించారు. దీనిపై వరహాలగెడ్డ భూమి విక్రయం శీర్షికతో 'ప్రజాశక్తి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. స్థలం చుట్టూ జెసిబితో ట్రెంచ్ కట్ చేసి అధికారులు చేతులు దులుపు కోకుండా జరిగిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గురుకులంలో పర్యటిస్తున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు

గురుకులాన్ని సందర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

ప్రజాశక్తి- కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

కురుపాం గురుకుల పాఠశాలలో విద్యార్థుల మృతిపై ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ మానవ హక్కుల కమిషన్ బుధవారం సమగ్రంగా విచారణ చేపట్టింది. కమిషన్ సభ్యులు బుధవారం ఉదయం పాఠశాలకు చేరుకుని, అక్కడి వసతి గృహాలు, భోజనశాల, తరగతి గదులు, ఆరోగ్య సదుపాయాలు తదితర విభాగాలను అణువణువూ పరిశీలించారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి, సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల మరణానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరించారు. అనంతరం మరణించిన విద్యార్థుల కుటుంబాలను వ్యక్తిగతంగా కలిశారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ కార్యాలయం: చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

స్వాధీనత నోటీసు
((అనుబంధం IV) (రూల్ 8(1) క్రింద)

ఏదైతే దిగువసంతకందారు అయిన మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు పేర్కొన్న నోటీసులో వివరించబడిన మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీత (పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి) లను పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు లోన్ అకౌంట్ నంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	లోన్ ఒప్పందం నం. : LAP1MIR000169326 శ్రీ/శ్రీమతి.కనమర్లపుడి ప్రవీణ్, శ్రీ/శ్రీమతి. కనమర్లపుడి ఆది పుల్లారావు, శ్రీ/శ్రీమతి. కనమర్లపుడి శిల్ప, ఇరువురి నివాసం : ఇంటి నం.1-6-106, దాచేపల్లి, పల్నాడు, బస్టాండ్ వద్ద, గుంటూరు, తెలంగాణ-522414. ఇక్కడ కూడా : హౌ.నం.6-106, బ్లాక్ నం.6, వార్డు నం.1, బొడ్డిరెడ్డి గారి వీధి, దాచేపల్లి గ్రా/మం, లాప్ రీసెల్ ఇండిపెండెంట్ ఇల్లు, దాచేపల్లి, దాచేపల్లి, పల్నాడు, ఆంధ్రప్రదేశ్-522414.	01-09-2025	28.08.2025 నాటికి రూ. 20,00,919/- (ఇరవై లక్షల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రార్, దాచేపల్లి మండలం, దాచేపల్లి గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఎస్‌వై.నం.995/15 లో బ్లాక్ నం.06, వార్డు నం.1, సెమీ ఫినిష్డ్ ఇంటి డో.నం.6-106 మొత్తం పరిధి 55.30 చ.గ.లు. 46.23 చ.మీ.లు. హద్దులు: తూర్పు : 30.6 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : గుంటు పల్లి వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం : కనమర్లపూడి గోపినాథ్, దక్షిణం: 16.4 అ.లు. వెడల్పు రోడ్డు. డిపాజిటర్ తో కలిసి ఆమె/అతని సాక్షిగా ఈ రోజు, నెల మరియు సంవత్సరం పైన పేర్కొనబడింది.	స్వాధీనతా తేది : 08.11.2025

తేది : 08.11.2025
ప్రదేశం : పల్నాడు

అధికృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన తేది **29.11.2025** న **విక్రయించబడునని** యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 29.11.2025, మ॥ 12.30 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు
ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించి యుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.27.11.2025, గురువారం, సా॥ 4-00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకోబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.27.11.2025, మధ్యాహ్నం 2-00 గం॥లకు లోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.5,000/-** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

వ. నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	ఖాతా నెంబరు	స్థూల బరువు గ్రాముల్లో	నికర బరువు గ్రాముల్లో
1	**శ్రీ పరస సుజన్ రాజు, తండ్రి: పరస సుందరరావు,** చిరునామా: ఫ్లాట్ నెం.2, రోహిణి అపార్ట్‌మెంట్స్, 4/29, బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.	055116630000564	31 గ్రా.	28 గ్రా.

తేది: 12.11.2025, ప్రదేశం: తాడికొండ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

यूनियन बैंक ऑफ इंडिया / Union Bank of India — A Government of India Undertaking
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత/లు : 1) శ్రీ బొల్లినేని అవినాష్, తండ్రి : బొల్లినేని నిరంజన రావు, డి.నెం.3-37, మణికంఠ నిలయం, లక్ష్మీపురం తిరువూరు, తిరువూరు మండలం, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521235, **2) శ్రీ బొల్లినేని నిరంజన రావు, తండ్రి : బి. ముత్తయ్య,** డి.నెం.3-37, మణికంఠ నిలయం, లక్ష్మీపురం తిరువూరు, తిరువూరు మండలం, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521235.

విషయం : బ్యాంక్ వారికి శ్రీ బొల్లినేని నిరంజన రావు ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ **13(2)** క్రింద **ది.14-07-2023** న **డిమాండ్ నోటీసు** ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్ధేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.07-03-2024** న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి **లాంఛనముగా స్వాధీనం** చేసుకోవడమైనది.

ఆస్తిని **లాంఛనముగా స్వాధీనం** చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.

కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

షెడ్యూల్ ఆస్తి

తిరువూరు యస్ఆర్ఓ లో ది.07-04-2007 నాటి రిజిస్ట్రర్డ్ విక్రయ దస్తావేజు నెం.1434/2017 ప్రకారం : ఆంధ్రప్రదేశ్, యన్‌టిఆర్ జిల్లా, తిరువూరు సబ్ డివిజన్ మరియు మండలం, లక్ష్మీపురం గ్రామము మరియు పంచాయతీ, ఆర్‌యస్ నెం.268/1 మరియు 270, డోరు నెం.3-37 నందు దస్తావేజు ప్రకారం 478.86 చ॥గ॥లు లేదా 403.33 చ॥మీ॥లు (భూమి విస్తీర్ణము) మరియు వాస్తవాల ప్రకారం 351.16 చ॥గ॥ల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని ఆర్‌సిసి బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** విజయవాడ నుండి భద్రాచలం వెళ్ళు రోడ్, **దక్షిణం :** మేక శివయ్య మరియు మేక రామకృష్ణకు చెందిన స్థలము, **పడమర :** మారుపూడి పుష్పగిరికి చెందిన స్థలము, **ఉత్తరం :** వేమూరి వెంకట హరిబాబుకు చెందిన స్థలము. గుగూల్ అక్షాంశ రేఖాంశములు : 17.080671, 80.623484.

స్థలం : విజయవాడ, తేది : 31-10-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఇండియన్ బ్యాంక్ — బర్కత్‌పుర బ్రాంచ్

इंडियन बैंक / Indian Bank — इलाहाबाद / ALLAHABAD
3-4-499 & 3-4-764, బర్కత్‌పుర కమాన్ దగ్గర, బర్కత్‌పుర, హైదరాబాద్-500027, ఫోన్: 040-27564472,27568152, 9948123041, ఇ-మెయిల్: barkatpura@indianbank.co.in

అనుబంధము-4-ఎ (రూల్ 8(6)/9(1) లోని నిబంధనలు చూడుము)
స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ [illegible]

[illegible]

1. శ్రీ ఉమేష్ కుమార్ సింగ్- అధీకృత అధికారి - 9948123054
2. శ్రీమతి జె. సంగీత- బ్రాంచ్ మేనేజర్/అధీకృత అధికారి - 9948123041

క్యూబాకు సంఘీభావం

న్యూఢిల్లీ : అమెరికా ఆంక్షలతో కుదేలవుతున్న క్యూబాకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి సంఘీభావం తెలిపారు. బుదవారం నాడు ఇండియాలోని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ ఢిల్లీలోని సిపిఎం కేంద్ర కార్యాలయం ఎకె గోపాలన్ భవన్‌లో ఎం.ఎ బేబీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు . బేబీ రాసిన తాజా పుస్తకం ద్వారా వచ్చిన రాయల్టీ 1లక్ష రూపాయలను క్యూబా సంఘీభావ నిధికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బేబీ మాట్లాడుతూ భారత ప్రజలు ఎల్లప్పుడూ క్యూబా ప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు. కొద్దిసేపు ఇరువురు రెండు దేశాల రాజకీయ అంశాలను చర్చించుకున్నారు. దీనిలో పోలిట్ బ్యూరో సభ్యులు, అంతర్జాతీయ విభాగాధిపతి ఆర్. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు విడుదల చేయండి

- నిర్మలా సీతారామన్‌కు మంత్రి నారాయణ విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ కేంద్రాన్ని కోరారు. బుధవారం నాడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో నారాయణ భేటీ అయ్యారు. మున్సిపల్ శాఖకు సంబంధించి కేంద్ర పథకాలతో రావాల్సిన నిధులు కేటాయింపు, విడుదలపై చర్చించారు. అమృత్ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. మంత్రి నారాయణ ప్రతిపాదనలపై సీతారామన్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

మరోకారు స్వాధీనం

న్యూఢిల్లీ : ఎర్రకోట వద్ద పేలుడు ఘటన కేసు సంబంధించి మరో కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో పేలిపోయిన ఐ20 కారు నడిపిన నిందితుడి పేరుతో మరో కారు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎరుపు రంగు ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు కోసం ముమ్మర గాలింపు చేపట్టిన పోలీసులు.. చివరకు హర్యానాలో గ్రామంలో స్వాధీనం చేసుకున్నారు. మరో కారు ఎక్కడుందో కనిపెట్టేందుకు ముమ్మర గాలింపు చేపట్టి పోలీస్ స్టేషన్లు, సరిహద్దు చెక్‌పోస్టులను అప్రమత్తం చేశారు. వాహన నంబరు, ఇతర వివరాలను కూడా భారీగా ప్రచారం చేశారు. చివరకు హర్యానాలోని ఖాండవాలీ గ్రామంలో గుర్తించిన పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఈ కేసు విచారణ కోసం ఎన్ఐఎ జమ్మూకాశ్మీర్ పోలీసుల నుంచి, ఢిల్లీ పోలీసుల నుంచి, హర్యానా పోలీసుల నుంచి జైష్ ఏ మహ్మద్‌కు సంబంధించిన అన్ని కేసుల డైరీలను సేకరించారు.

సిఐడి ఎస్‌పి చక్రవర్తికి గోవా ఐరన్ మెన్ మెడల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'గోవా ఐరన్ మెన్ 70.3' పోటీల్లో భాగంగా గోవా మిరామర్ బీచ్‌లో ఈ నెల 9న నిర్వహించిన ట్రైథ్లాన్ (స్విమ్మింగ్, రన్నింగ్, సైక్లింగ్) పోటీల్లో నిర్ణీత సమయానికి లక్ష్యాన్ని చేరుకున్నందుకు రాష్ట్ర సిఐడి ఎస్‌పిగా పనిచేస్తున్న కె చక్రవర్తి మెడల్ సాధించారు. ఈ మేరకు డిజిపి కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. డిజిపి హరీష్‌కుమార్ గుప్తాను ఆయన పేషీలో బుధవారం చక్రవర్తి కలిశారు. ఈ సందర్భంగా ఆయనను డిజిపి అభినందించారు.

క్రమబద్ధీకరణ తప్పని సరి

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం నిర్మాణ ప్రాంతం, రోడ్లు విస్తరణ ఉంటే దానికి సంబంధించిన ప్లాను, ఎల్‌టిపి జారీచేసిన స్టెబిలిటీ సర్టిఫికెట్‌ను జత చేయాలని సూచించారు. 18 మీటర్ల కంటే ఎత్తున్న నివాస భవనాలు, 15 మీటర్ల కంటే ఎత్తున్న వాణిజ్య భవనాలు, 500 చదరపు మీటర్ల అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న పాఠశాలలు, సినిమాహాల్లు, ఫంక్షన్ హాళ్లు వంటి వాటికి అగ్నిమాపక శాఖ నుండి అనుమతిపత్రం కూడా సమర్పించాలని పేర్కొన్నారు. అనుమతి లేకుండా నిర్మించిన ఫ్లోర్‌కు సంబంధించి మొత్తం నిర్మాణానికి జరిమానా విధించనున్నారు. అనధికార లేఅవుట్లలో కట్టిన భవనాలను కూడా క్రమద్దీకరించనున్నారు. 1997కు ముందు నిర్మించిన భవన అయితే 25 శాతం జరిమానా తగ్గిస్తామని, దీనికిగాను ఇంటి పన్ను దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. గుర్తించిన మురికివాడల్లో ఉన్న భవనాలకు 50 శాతం మాత్రమే జరిమానా విధించనున్నట్లు వివరించారు.

ఉల్లి రైతు కన్నీరు

- మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల్లో దారుణంగా పడిపోయిన ధర
- కిలో రూ.1కి పతనం
- మద్దతు ఊసెత్తని డబుల్ ఇంజిన్ సర్కార్

భోపాల్ : మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఉల్లి పంట పండించిన అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. ఇప్పటికే పాత ఉల్లి పంట నిల్వలు ఉండగా..ఇప్పుడు కొత్త పంట కూడా మార్కెట్‌లోకి రావడం, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు ఎగుమతులు నిలిపివేయడం వంటి కారణాల మూలాన ధరలు అమాంతం పడిపోయాయి. మంగళవారం కిలో రూ.2కు పడిపోయిన ధరలు బుధవారం రూ.1 కంటే దిగువకు పడిపోయాయి. కనీసం రవాణా ఛార్జీలు కూడా దక్కకపోవడంతో రైతు మార్కెట్‌లోనే కంటతడి పెడుతున్నారు.

ఉల్లి ప్రధాన మార్కెట్లలో ఒక్కటైన మధ్యప్రదేశ్‌లోని మాల్వా ప్రాంతంలో మంగళవారం కిలో ఉల్లి ధర రూ.2గా ఉంది. బుధవారం మరో ప్రధానమార్కెట్ అయిన మంద్‌సౌర్‌లో కిలో ఉల్లి ధర రూ.1కి, అంతకంటే దిగువకు పడిపోయింది. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. మాల్వాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక రాజస్థాన్‌లోని అల్వార్‌లోనూ ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్కడ కూడా కిలో ఉల్లి రూ.1 నుంచి రూ.5 మధ్యనే పలుకుతోంది. నాణ్యత మరీ అధికంగా ఉంటే కిలో రూ.8 చొప్పున కొంటున్నారు.

ఇక ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి పాయల మార్కెట్‌గా పేరొందిన మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలోనూ ఉల్లి రైతు గోడు అంతాఇంత కాదు.

చాలా చోట్ల రైతులు ఉల్లి పంటను మార్కెట్‌కు తీసుకెళ్లితే రవాణా ఖర్చులు కూడా రావడం లేదని, పొలాల్లోనే వాటిని వదిలేస్తున్నారు. కొన్ని మాసాల నుంచే అక్కడి రైతులు మద్దతు ధర కోసం వివిధ రూపాల్లో పోరాడుతూనేవుంది.

కొత్త, పాత ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్‌లోకి వచ్చిన నేపథ్యంలోనే ఉల్లి పాయల ధరలు పడిపోయినట్లు ప్రకటించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని బిజెపి నేతృత్వ డబుల్ ఇంజిన్ సర్కార్లు చేతులు దులిపేసుకుంటున్నాయి. అన్నదాతలకు కనీస మద్దతు కూడా ఇవ్వకుండా పరిహాసమాడుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఉల్లి పంటకు మద్దతు ధర కల్పించి..ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసినా..డబుల్ ఇంజిన్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తోంది. దాదాపు ఆరు నెలలుగా తమ ఉత్పత్తులను నిల్వ చేసినప్పటికీ.. సరైన ధర లభించడం లేదని, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. వెల్లుల్లి ధరలు కూడా భారీ స్థాయిలో పడిపోవడంతో అక్కడి రైతన్నలు ఆక్రందనకు గురౌతున్నారు. వాతావరణ పరిస్థితులు, నిల్వ చేయడానికి అవసరమైన గోడాన్లు లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం వెరసి ఉల్లి పంట సాగు చేసే రైతన్నలను సంక్షోభంలోకి నెట్టేశాయని మహారాష్ట్ర స్టేట్ ఆనియన్ ప్రొడ్యూసర్స్ ఫార్మర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ డిఘోలే అన్నారు. సంక్షోభ నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

రవాణా ఖర్చు కూడా రావడం లేదు..

రత్లాం వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి ధర కేవలం రూ.600గా ఉంది. పొలం నుంచి మార్కెట్‌కు ఉల్లిని తరలించడానికి రవాణాకు అయిన ఖర్చు కూడా రావడం లేదని నగ్రా గ్రామానికి చెందిన ఓ అన్నదాత వాపోయాడు. '30 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్‌కు తరలించేందుకు రూ.2 వేలు అయ్యింది. మార్కెట్‌లో అమ్మగా క్వింటాల్‌కు రూ.250లే వచ్చాయి. తీవ్రంగా నష్టపోయాం' అని దుంఖం నిండిన కళ్లతో ఆ రైతు అన్నారు.

మహా గట్‌బంధన్ క్లీన్‌స్వీప్ ఖాయం

- గోడి మీడియా కథనాలపై మండిపడ్డ తేజస్వి యాదవ్
- పిఎంఓ, అమిత్ షా చెప్పిందే మీడియా చెబుతుందని వ్యాఖ్యలు

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహా గట్‌బంధన్ క్లీన్‌స్వీప్ ఖాయమని ఆర్‌జెడి నాయకులు తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం విడుదలై ఎగ్జిట్ పోల్ ఫలితాలపై ఆయన విమర్శలు చేశారు. ఒకపక్క ప్రజలు ఓటు వేయడానికి ఇంకా క్యూల్లో నిలుచుని వుండగానే మరోపక్క ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడ్డాయంటూ తేజస్వి యాదవ్ వ్యాఖ్యానించారు. బీహార్‌లో రెండు దశల్లో పోలింగ్ ముగిసిన వెంటనే మంగళవారం ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడ్డాయి. ఇటువంటి తరహా సర్వేలు చాలా ఒత్తిడితో జరుగుతూ వుంటాయని ఆయన వ్యాఖ్యానించారు. 'గోడి మీడియా' తప్పుడు కథనాలు ప్రచురిస్తూ వుంటుందని అన్నారు. బాలివుడ్ నటుడు ధర్మేంద్ర మరణించారని, యోగి ఆదిత్యనాథ్ సంతాప సందేశం పంపారని కూడా ఇదే మీడియా ప్రసారం చేసిందని తేజస్వి యాదవ్ విమర్శించారు. బుధవారం పాట్నాలో తన అధికార నివాసంలో ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఎంతమందిని సర్వే చేశారు వంటి వివరాలను ఈ ఎగ్జిట్ పోల్స్ ఇవ్వవని అన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఓ), అమిత్ షా ఏది చెబుతారో మీడియా కూడా అదే చూపిస్తుందని వ్యాఖ్యానించారు.

"2020 అసెంబ్లీ ఎన్నికలతో పోలుస్తూ, మరో 72లక్షల మంది ప్రజలు ఓటు వేశారు. 243 అసెంబ్లీ నియోజకవర్గాలతో దీన్ని లెక్కిస్తే ఒక నియోజకవర్గంలో 29వేల పైచిలుకు ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేవలం మార్పు కోసమే ఇంత పెద్ద స్థాయిలో ఓటింగ్ జరిగింది. ఈ ప్రభుత్వం మారబోతోంది, 72లక్షల ఓట్లు నితీష్ కుమార్‌ను కాపాడేవి కావు, ఆయన ప్రభుత్వాన్ని మార్చేవి." అని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. 1951 నుండి ఇప్పటివరకు బీహార్‌లో అతిపెద్ద మొత్తంలో 67శాతం పోలింగ్ నమోదైంది.

గతంలో కూడా ఈ ఎగ్జిట్ పోల్స్ జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి అని రాశాయి, కానీ ఫలితాలు పూర్తి విరుద్ధంగా వచ్చాయన్నారు. అంతేకాదు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఈ సంస్థలు 400 సీట్లు దాటతాయని రాశాయని గుర్తు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను మందకొడిగా సాగేలా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి జిల్లాలో మిలటరీ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భయాందోళనలు నెలకొనేలా చేస్తున్నారన్నారు. "వారిని ఏమైనా చేయనివ్వండి, ఈసారి మహాగట్ బంధన్‌కు పూర్తి స్థాయి విజయం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

డిజిటల్ మీడియా అడ్డగోలు ఉల్లంఘనలు

- వాటి నుంచే 97 శాతం ఫిర్యాదులు
- టివి, పేపర్లపై 3 శాతం కంటే తక్కువ
- టాప్‌లో బెట్టింగ్ ప్రకటనలు
- మెటాపైనే అత్యధికం
- ఎఎస్‌సిఐ రిపోర్ట్‌లో వెల్లడి

ముంబయి : డిజిటల్ మీడియాలోనే అత్యధికంగా ప్రకటనల ఉల్లంఘనలు చోటు చేసుకుంటున్నాయని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన కాలానికి సంబంధించిన అర్థ వార్షిక కంప్లయింట్ నివేదికను ఎఎస్‌సిఐ వెల్లడించింది. ప్రపంచంలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ఆధిపత్యాన్ని, అదే సమయంలో వాటిలో పెరుగుతున్న ఉల్లంఘనలను స్పష్టంగా ఎత్తి చూపింది. ఆ రిపోర్ట్ వివరాలు.. మొత్తం ప్రకటనల ఉల్లంఘన ఫిర్యాదులలో అత్యధికంగా 97 శాతం డిజిటల్ మీడియా నుంచే రావడం దిగ్భ్రాంతికరమైన విషయం. టివి, ప్రింట్ వంటి సాంప్రదాయ మాధ్యమాలలో కేవలం 3 శాతం కంటే తక్కువగా ఉల్లంఘనలు ఉండటం విశేషం. గత ఏడాదితో పోలిస్తే ఫిర్యాదుల సంఖ్య 70 శాతం పెరిగింది. ఇది ప్రకటనలపై వినియోగదారుల్లో పెరుగుతున్న అవగాహన లేమిని సూచిస్తుంది.

జూదం ప్రకటనలే ఎక్కువ..

అమెరికా కేంద్రంగా పని చేస్తోన్న మెటాపై అత్యధిక ఫిర్యాదులు వచ్చాయి. మొత్తం ఉల్లంఘనలలో 79 శాతం మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ నుంచే వచ్చాయి. ఇతర వెబ్‌సైట్‌లపై 13.7 శాతం, గూగుల్‌పై 4.6 శాతం చొప్పున ఫిర్యాదులు అందాయి. చట్టవిరుద్ధమైన బెట్టింగ్, వ్యక్తిగత సంరక్షణ, ఆరోగ్య సంరక్షణ, ఆహారం, పానీయాలు, విద్యా రంగానికి చెందిన ప్రకటనలు 90 శాతం ఉల్లంఘనలకు కారణమయ్యాయి. దేశంలో చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ బెట్టింగ్, జూదంపై అత్యధికంగా 4,578 ఫిర్యాదులు నమోదయ్యాయి. వ్యక్తిగత సంరక్షణ (367), ఆరోగ్యసంరక్షణ (332), పానీయాలు (211), విద్య (71) రంగాలపై ఫిర్యాదులు వచ్చాయి మొత్తంగా 6,117 ప్రకటనల ఫిర్యాదులపై విచారణ చేసింది. వీటిలో 98 శాతం వాటికి సవరణ అవసరమని గుర్తు చేసింది.

ఇన్‌ఫ్లుయెన్సర్ల తీరుపై ఆందోళన

భారతదేశంలోని అగ్రశ్రేణి డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లలో 76 శాతం మంది తమ పెయిడ్ పార్ట్‌నర్‌షిప్ మార్గదర్శకాలను పాటించడం లేదు. ఇది వినియోగదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని ఎఎస్‌సిఐ పేర్కొంది. "ఈ నివేదికలో డిజిటల్ ప్రకటనల పర్యవేక్షణలో ఉన్న సవాళ్లకు నిదర్శనం. చాలా మంది చిన్న స్థాయి ప్రకటనదారులు సరైన లీగల్ టీమ్‌లు లేకుండా పనిచేయడం, తక్కువ వ్యవధిలో ఎక్కువ డిజిటల్ క్యాంపెయిన్‌లు చేయడం వంటి కారణాల వల్ల ఉల్లంఘనలు పెరుగుతున్నాయి." అని ఎఎస్‌సిఐ సిఇఒ మనీషా కపూర్ పేర్కొన్నారు.

చీకటిలోనే గడుపుతున్నాం

- గాజా వాసుల కన్నీటి వెతలు
- కాల్పుల విరమణ జరిగినా మారని బతుకులు

మధ్య గాజాలోని నుసెయిరాత్ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం లేని నివాసంలోనే పనులు చేసుకుంటున్న మహిళ

గాజా : ఇజ్రాయిల్-హమాస్ మధ్య గత నెలలో కాల్పుల విరమణ జరిగినప్పటికీ గాజాలోని పాలస్తీనియన్ల బతుకుల్లో ఏ మాత్రం మార్పు రాలేదు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించకపోవడంతో 31 సంవత్సరాల హనన్ అల్-జోజో తన ముగ్గురు పిల్లలకు ఫ్లాష్‌లైటు వెలుగులోనే ఆహారాన్ని అందిస్తోంది. కరెంటు లేకపోవడంతో చాలా చోట్ల ఫ్లాష్‌లైట్లు కూడా పనిచేయడం లేదు. 'చీకటిలో మగ్గిపోతున్నాం. సూర్యాస్తమం అయినప్పుడు ప్రార్థనలు చేస్తాం. ఫ్లాష్‌లైటులో లైటు ఉంటే దానిని వెలిగిస్తాం. లేకుంటే భోజనం చేయకుండానే పడుకుంటాం' అని ఆమె చెప్పారు. రెండు సంవత్సరాల క్రితం యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఆమె కుటుంబానికి విద్యుత్ సౌకర్యమే లేకుండా పోయింది. వారు గాజా నుంచి తొలుత రఫా నగరానికి చేరుకున్నారు. అక్కడ కూడా వారికి కొవ్వొత్తులే దిక్కయ్యాయి.

'ఎట్టకేలకు ఒక ఎల్ఈడీ బల్బు పెట్టుకున్నాం. కానీ అది పగిలిపోయింది. కొత్తది కొనడానికి మా వద్ద డబ్బు లేదు. బ్యాటరీని తెచ్చుకోవాలని ప్రయత్నించాం. కానీ దాని ఖరీదు ఎక్కువ. అందుబాటులో కూడా లేదు' అని అల్-జోజో చెప్పారు. యుద్ధం ప్రారంభం కావడానికి ముందు గాజా వాసులు ప్రధానంగా ఇజ్రాయిల్ నుంచి దిగుమతి చేసుకున్న విద్యుత్‌పై ఆధారపడే వారు. అయితే యుద్ధ సమయంలో దాని సరఫరా సరిగా జరగలేదు. గాజాకు ఇజ్రాయిల్ నుంచి 120 మెగావాట్ల విద్యుత్ సరఫరా జరిగేది. గాజాలో ఉన్న ఏకైక విద్యుత్ ప్లాంటులో 60 మెగావాట్ల ఉత్పత్తి జరిగేది. అయితే యుద్ధం ప్రారంభమైన కొద్ది రోజులకే విద్యుత్ ప్లాంటుకు ఇంధన కొరత ఎదురైంది. సెంట్రల్ గాజాలో ఆశ్రయం పొందుతున్న వారు ప్రస్తుతం సూర్యాస్తమయం లోపే తమ పనులన్నింటినీ ముగించుకుంటున్నారు. కొందరు సౌర విద్యుత్ ద్వారా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.

హమాస్‌పై ప్రతీకారేచ్ఛతో గాజాకు విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని ఇజ్రాయిల్ మంత్రి ఎలి కోహెన్ మార్చిలో ఆదేశాలు జారీ చేశారు. కాల్పుల విరమణ మొదలైన తర్వాత శిథిలాలను తొలగించడానికి అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేయాల్సి వస్తోంది. దీంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం సాధ్యపడడం లేదు.

ఢిల్లీ పేలుడుపై చర్చకు పార్లమెంటరీ ప్యానల్ నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎర్రకోట సమీపంలో సోమవారం జరిగిన భారీ పేలుడు ఘటనపై చర్చకు కేంద్ర హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నిరాకరించింది. బుధవారం నాడిక్కడ ఛైర్ పర్సన్ రాధా మోహన్ దాస్ అగర్వాల్ అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటన ప్రస్తావనకు వచ్చింది. అయితే దీనిపై చర్చించేందుకు ఛైర్‌పర్సన్ నిరాకరించారు. ఢిల్లీ పేలుడు ఘటనలో 13 మంది మృతి చెందిన అంశాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి లేవనెత్తారు. ఇంటెలిజెన్స్ వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే అంశంపై చర్చ చేపట్టేందుకు కమిటీ ఛైర్‌పర్సన్ రాధా మోహన్ దాస్ నిరాకరించారు. దీనిపై సుమోటో ప్రకటన చేసేందుకు కూడా నిరాకరించారని సమాచారం. విపత్తు నిర్వహణ ఎజెండాపై పార్లమెంటరీ కమిటీ బుధవారం సమావేశమైంది. దీనిపై తమ అభిప్రాయాలు చెప్పేందుకు హోం మంత్రిత్వ శాఖ, నేషనల్ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ (ఎన్ఐడిఎం), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ క్యాంప్, హోం గార్డ్స్ డిజిలు హాజరయ్యారు.

నిందితులతో సంబంధం లేదు

- ఢిల్లీ పేలుడుపై అల్ ఫలాహ్ వర్శిటీ విసి

ఛండీగఢ్ : ఢిల్లీ పేలుడు ఘటనపై హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉన్న అల్ ఫలాహ్ యూనివర్సిటీ యాజమాన్యం స్పందించింది. ఈ పేలుడు ఘటనకు సంబంధించి యూనివర్శిటీలో పని చేస్తోన్న వైద్యులు కీలక అనుమానితులుగా పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ భూపిందర్ కౌర్ ఆనంద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ దురదృష్టకర పరిణామాలు తమను బాధించాయని, తమ సంస్థ గురించి వస్తోన్న కథనాలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు అయిన వైద్యులకు తమతో వత్తిపరమైన సంబంధం మాత్రమే ఉందని, అది మినహా ఎటువంటి సంబంధమూ లేదని భూపిందర్ స్పష్టం చేశారు.

'అల్-ఫలాహ్ గ్రూప్ 1997 నుంచి వివిధ విద్యాసంస్థలను నిర్వహిస్తోంది. తర్వాత యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ దీనిని గుర్తించింది. 2019 నుంచి ఇక్కడ ఎంబిబిఎస్ కోర్సును నిర్వహిస్తున్నాం. మా సంస్థలో విద్యనభ్యసించి, పట్టభద్రులైన వారు భారత్, విదేశాల్లో ప్రముఖ ఆసుపత్రులు, సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న దురదష్టకర పరిణామాలు మమ్మల్ని బాధించాయి. వాటిని మేం ఖండిస్తున్నాం. ఈ బాధాకర ఘటనలతో ప్రభావితమైన వారి గురించే మా ఆలోచనంతా. దర్యాప్తులో భాగంగా మా వద్ద పనిచేస్తోన్న ఇద్దరు వైద్యులను అదుపులోకి తీసుకున్నారని తెలిసింది. వత్తిపరంగా తప్ప, వారికి విశ్వవిద్యాలయంతో ఎలాంటి సంబంధం లేదు. యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొన్ని ఆన్‌లైన్ సంస్థలు నిరాధార కథనాలు వ్యాప్తి చేయడంపై ఆందోళన చెందుతున్నాం. ఆ కథనాల్లో పేర్కొన్నట్టుగా.. మేం ఎటువంటి రసాయనాలను నిల్వ చేయడం లేదు.. ఉపయోగించడం లేదు. మా ల్యాబ్‌లను మేం అందిస్తోన్న కోర్సులకు తగ్గట్టుగా వినియోగిస్తున్నాం. యూనివర్సిటీకి సంబంధించి రాసే కథనాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అధికారిక మార్గాల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలి' అని భూపీందర్ కౌర్ పేర్కొన్నారు.

వరుస పేలుళ్లకు ఉగ్రవ్యూహం

- జాతీయ మీడియాలో కథనాలు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో ఎర్రకోట వద్ద చోటుచేసుకున్న కారు పేలుడు ఘటనపై దర్యాప్తు సందర్భంగా అనేక సంచలనాలు వెలుగులోకి వస్తున్నాయి. జాతీయ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం..2008 సెప్టెంబరు 26న ముంబయి జరిగిన వరుస దాడుల తరహాలో దేశ రాజధాని ఢిల్లీలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఉగ్రవాద దాడులకు లక్షిత ప్రాంతాలుగా ఎర్రకోట, ఇండియా గేట్ సహా ప్రముఖ కట్టడాలున్నట్లు సమాచారం. ఇందుకోసం పెద్ద సంఖ్య బాంబులను సంసిద్ధం చేసుకున్నట్లు కూడా జాతీయ మీడియా తన కథనాల్లో పేర్కొంది.

వైద్యుల టెర్రర్ వెనుక జైషే మహ్మద్

ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఇడిలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి.

అల్ ఫలాహ్‌కు అప్రతిష్ఠ

వైద్యుల టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, ఢిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

10 మంది సభ్యులతో ఎన్ఐఎ ప్రత్యేక బృందం

ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది.

రక్షణ వ్యయం పెంపుపై విభేదాలు

- గాజా, ఉక్రెయిన్ సహా పలు అంశాలపై జి 7 దేశాల చర్చలు

ఓంటారియో : రక్షణ వ్యయం, వాణిజ్యం, గాజాలో కాల్పుల విరమణ ప్రణాళిక, రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి స్వస్తి పలికే యత్నాలు వంటి పలు అంశాలపై అమెరికాకు, కెనడా వంటి సాంప్రదాయ మిత్రపక్షాలకు మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో జి 7 దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు దక్షిణ ఓంటారియోలో సమావేశమయ్యారు. వాణిజ్యపరమైన ఒత్తిళ్ళు వున్నప్పటికీ పలు అంశాల్లో సంబంధాలు కొనసాగించాల్సి వుందని కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. మంగళ, బుధవారాల్లో జి 7 దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి కెనడా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సమావేశానికి ఆస్ట్రేలియా, బ్రెజిల్, భారత్, సౌదీ అరేబియా, మెక్సికో, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్ దేశాల విదేశాంగ మంత్రులను కూడా అనితా ఆనంద్ ఆహ్వానించారు. మధ్య ప్రాచ్యంలో దీర్ఘకాలంలో శాంతి సుస్థిరతలను ముందుకు తీసుకెళ్ళడంపై సహా పలు అంశాలపై మంగళవారం చర్చించినట్లు చెప్పారు. శాంతి ప్రణాళికను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిరక్షించాలని ఆమె వ్యాఖ్యానించారు.

ప్రధానంగా రక్షణ వ్యయం ఈ గ్రూపు సభ్య దేశాల మధ్య ఘర్షణకు కేంద్రంగా వుంది. జపాన్ తప్ప మిగిలిన దేశాలన్నీ నాటో సభ్య దేశాలే. మిత్రపక్షాలన్నీ తమ రక్షణ వ్యయంలో 5శాతం పెంచాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. కొన్ని దేశాలు అంగీకరించగా, మరికొన్ని ఒప్పుకోలేదు. అలాగే గాజా శాంతి ప్రణాళికపై కూడా ఇలాగే విభేదాలు నెలకొన్నాయి. పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్‌లు ప్రకటించాయి.

అనితా ఆనంద్‌తో జై శంకర్ భేటీ

భారత్, కెనడాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పునర్నిర్మించేందుకు తాను ఎదురుచూస్తున్నట్లు విదేశాంగ మంత్రి జై శంకర్ చెప్పారు. జి 7 దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి ఓంటారియో వచ్చిన జై శంకర్ కెనడా మంత్రి అనితా ఆనంద్‌తో భేటీ అయ్యారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వాణిజ్యం, ఇంధనం, భద్రత, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై ఇరువురం చర్చించినట్లు అనితా ఆనంద్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

హెచ్-1బి వీసాలపై ట్రంప్ యూటర్న్

- అమెరికాలో నిపుణులు లేరని అంగీకారం
- విదేశీయుల అవసరం ఉన్నదని కితాబు

వాషింగ్టన్ : హెచ్-1బి వీసాల వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. హెచ్-1బి వీసా పథకాన్ని ఆయన సమర్ధిస్తూ కొన్ని రంగాలలో నైపుణ్యం కలిగిన వారి అవసరం దేశానికి ఉన్నదని చెప్పారు. ఫాక్స్ న్యూస్‌కు చెందిన లారా ఇన్‌గ్రహమ్‌కు ట్రంప్ మంగళవారం ఇంటర్వ్యూ ఇస్తూ నిపుణులైన వలస కార్మికుల విలువ తనకు తెలుసునని అన్నారు. చాలా కాలంగా నిరుద్యోగులుగా ఉన్న అమెరికన్లకు విస్తృత శిక్షణ ఇవ్వకుండా తయారీ, రక్షణ రంగాలలో సంక్లిష్టమైన బాధ్యతలు అప్పగించలేమని తెలిపారు. ప్రభుత్వానికి హెచ్-1బి వీసా ఆంక్షలు ప్రధానమైనవి కావా అని ప్రశ్నించగా ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి నిపుణులను రప్పించుకోవాల్సిన అవసరం అమెరికాకు ఉన్నదని చెప్పారు. అమెరికన్ల వద్ద చాలినంత నైపుణ్యం లేదా అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ 'లేదు. మనకు లేదు. కొన్ని రకాల నైపుణ్యం మన వద్ద లేదు. దానిని మనం నేర్చుకోవాల్సి ఉంటుంది' అని అన్నారు. విదేశీ కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు యాజమాన్యాలు...ముఖ్యంగా సాంకేతిక సంస్థలు హెచ్-1బి వీసా కార్యక్రమాన్ని ఉపయోగిస్తుంటాయి. అయితే దీనిపై ట్రంప్ తీవ్రమైన ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అమెరికాలో హెచ్-1బి వీసాలు కలిగిన వారిలో మన దేశానికి చెందిన సాంకేతిక నిపుణులు, వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో ఉన్నారు. సెప్టెంబర్ నెలలో ట్రంప్ జారీ చేసిన ఆదేశాలతో వారంతా హతాశులయ్యారు. సెప్టెంబర్ 21వ తేదీ తర్వాత వచ్చే వీసా దరఖాస్తులకు అదనంగా లక్ష డాలర్లు చెల్లించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆ తర్వాత అమెరికా విదేశాంగ శాఖ కొత్త ఫీజుపై వివరణ ఇచ్చింది. సెప్టెంబర్ 21 తర్వాత హెచ్-1బి వీసా కోసం దరఖాస్తు చేసే, హెచ్-1బి లాటరీలో ప్రవేశించే వ్యక్తులు లేదా కంపెనీలకే కొత్త ఫీజు వర్తిస్తుందని తెలిపింది.

జీవన సౌరభం

మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించాలి. బలహీనపరిచే ప్రతి ఆలోచనను తిరస్కరించాలి.

మీ కోసం

ఎంతకడిగినా వాటర్ బాటిళ్లు వాసన వస్తుంటే కొంచెం పేస్ట్ తీసుకుని అందులో కాసిన్ని నీళ్లు పోసి, ఆ మిశ్రమంతో బాటిల్ లోపల, బయట కడగాలి.

JEEVANA జీవన the family

కాకి సాయం

సుందరవనంలోని మృగరాజు సింహం చాలా కోప స్వభావం కలది. దానికి ఒకసారి ఏ జంతువు తినడానికి దొరకలేదు. ఆకలితో నకనక లాడింది. అప్పుడే దాని బంటు అయిన నక్క అక్కడికి వచ్చింది. సింహం దానితో 'తనకు చాలా ఆకలిగా ఉందని, ఏదైనా జంతువును తన వద్దకు పిలుచుకొని రమ్మ'ని ఆదేశించింది. ఆ నక్కకు ఎన్నాళ్లనుండో గున్న ఏనుగును తినాలని కోరికగా ఉంది. ఇదే సరైన సమయమని భావించింది. 'మృగరాజా! మీ ఆకలి తీరాలంటే తక్షణమే దేనినైనా తినడం మంచిది. ప్రస్తుతం నాకు దారిలో ఒక గున్న ఏనుగు కనిపించింది. దానిని ఇప్పుడే పిలుచుకొని వస్తాను' అని చెప్పి బయల్దేరింది.

నక్క, గున్న ఏనుగు వద్దకు వెళ్లి 'ఓ ఏనుగూ! నిన్ను సింహం వెంటనే రమ్మని ఆదేశించింది. నీవు చాలా జంతువులకు సాయం చేశావట. అది నిన్ను మంత్రిగా చేస్తుందట' అని చెప్పింది. అది విన్న గున్న ఏనుగు సంతోషంతో 'సరే నక్క మామా! నీ వెంట ఇప్పుడే వస్తాను. పద వెళదాం. అయితే దారిలో నా స్నేహితురాలు కాకిని కలవాలి. ఆ దారిలోనే బయల్దేరుదాం' అని అంది. నక్క ఒప్పుకోవడంతో రెండూ ఆ దారిలోనే బయలుదేరాయి.

కొద్ది దూరం వెళ్ళిన తర్వాత ఏనుగుకు దాని నేస్తమైన కాకి చెట్టు పైన కనిపించింది. నక్కతో వెళుతున్న గున్న ఏనుగుపై అది వాలింది. దాని చెవిలో ఏదో చెప్పింది. అప్పుడు ఏనుగు నక్కతో 'అయ్యో నక్క మామా! మృగరాజు వద్దకు వట్టి చేతులతో వెళ్లకూడదు కదా! నేను తొందరలో దానికి గాని, దాని పిల్లలకి గాని ఏమైనా ఇవ్వడానికి తీసుకొని రావడం మర్చిపోయాను. ఇప్పుడే వాటిని తెస్తానుండు' అని నక్క వద్దని అంటున్నా వినకుండా వెనుకకు మరలి వచ్చింది.

నక్క దాని వెంబడి వెనుకకు పరిగెత్తుకొని వచ్చి ఏనుగును మళ్లీ రమ్మని పిలిచింది. అప్పటికే ఏనుగు తన గుంపుని చేరింది. తనని రమ్మని పిలుస్తున్న నక్కతో 'నక్క మామా! నీ ఎత్తు నాకు అర్థమైంది! నన్ను సింహం చేత చంపించడానికి నీవు దాని వద్దకు తీసుకొని వెళ్తున్నావని నా నేస్తం కాకి చెప్పింది. అది నీవు సింహంతో మాట్లాడినప్పుడు అంతా విన్నదట. నా మిత్రురాలు కాకికి నీ సంగతి, సింహం సంగతి బాగా తెలుసు! అందుకే నేను ఆ కాకి వున్న దారిలో బయల్దేరాను. నీలాంటి దుష్టుల మాటలను నమ్మరాదని నాకు ఇప్పుడే తెలిసింది. అంతేకాదు. మన క్షేమాన్ని కోరే మిత్రుల సూచన పాటించాలని కూడా తెలుసుకున్నాను' అని అక్కడి నుండి వెళ్లి పోయింది. ఏనుగు చేతిలో భంగపడ్డ నక్క చేసేదిలేక సింహం వద్దకు వెళ్లి దానిచేత చీవాట్లు తిన్నది.

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి,
99085 54535.



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఐదు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

బి.రంజిత్,
9వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అనంత సాగర్,
సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఇది ఓ నాన్న చదివిన స్కూలు

స్కూలు జీవితం.. చాలామందికి అందమైన అనుభవం. కనీస వసతులు లేని స్కూళ్లల్లో చదువుతున్న వారికి మాత్రం అది పెద్ద భారం. అలా భారంగా ఓ కుర్రాడు ఓ స్కూల్లో చదివాడు. పెరిగి పెద్దయ్యాడు. పెళ్లి, ఉద్యోగంతో స్థిరపడ్డాడు. అయితే ఇప్పుడు మనం అతడి గురించి కాదు చెప్పకునేది. అతని కూతురు కాయల్ గురించి. కోవిడ్ సమయంలో దొరికిన విరామంతో తను తాతగారి ఊరికి వచ్చింది. అక్కడ వాళ్ల నాన్న చదివిన స్కూలు చూసింది. ఎప్పుడో దశాబ్దాల క్రితం నాన్న చదివేటప్పటికీ ఇప్పటికీ అక్కడ ఏం మార్పు జరగలేదని తెలుసుకుంది. విరిగిపోయిన బెంచీలు, పెచ్చులూడిన బ్లాక్ బోర్డుపైనే పాఠాలు చెబుతున్న టీచర్లు, మరుగుదొడ్లు లేక బాలురు పడుతున్న అవస్థలు తనని ఓ బృహత్తర పనికి పురికొల్పాయి. కాయల్ ఏం చేసింది? చూద్దాం..

తమిళనాడు పసంబలూర్‌లో ఉంటున్న తాతగారి ఇంటికి కాయల్ వచ్చింది. నగరంలోని ఓ ఇంటర్నేషనల్ స్కూల్లో తను 12వ తరగతి చదువుతోంది. తాతయ్య ఇంటికి వచ్చిన కాయల్‌కి నాన్న చదువుతున్న స్కూలు చూడాలనిపించింది. తాతతో చెప్పి ఎంతో సంతోషంగా అక్కడికి బయల్దేరింది. నాన్న కూర్చొన్న బెంచీ, పాఠాలు చెప్పిన టీచర్లు, బ్లాక్‌బోర్డులు వీటన్నింటితో పెనవేసుకున్న నాన్న జ్ఞాపకాలని అందమైన అనుభవాల్లాగా మార్చి ఇవ్వాలనుకుంది. కానీ కాయల్ అక్కడి స్కూలు పరిస్థితి చూసి అవాక్కయ్యింది. కనీస మౌలిక వసతుల్లేని ఆ స్కూల్లో విద్యార్థులు చాలా భారంగా విద్యనభ్యసిస్తున్నారు. దీని గురించి కాయల్ ఏం చెప్పిందంటే..

'ఆ పరిస్థితి చూసి నాకు కళ్లల్లో నీళ్లు వచ్చాయి. ఇంత కష్టమైన పరిస్థితుల్లో చదువు నేర్చుకుంటున్న విద్యార్థులని చూసి చాలా బాధేసింది. దశాబ్దాలు గడుస్తున్నా స్కూల్లో ఏం మారలేదని టీచర్లు చెప్పినప్పుడు తక్షణం స్కూలు కోసం ఏదైనా చేయాలనుకున్నాను' అంటున్న 17 ఏళ్ల కాయల్ తన సేవింగ్స్‌ని ఖర్చుపెట్టి స్కూలుకి అవసరమైన వసతులు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. కూతురు నిర్ణయానికి నాన్న ఎంతో సంతోషించాడు.

చేయి చేయి కలిసింది..

అమ్మానాన్న ప్రోత్సాహంతో 2022లో కాయల్, నాన్న చదివిన ఆ స్కూలుకి రెండు కంప్యూటర్లు, ప్రింటర్‌ని అందించింది. 2023లో అన్ని క్లాసులకి కొత్త బ్లాక్ బోర్డులు ఇచ్చింది. ఈ

ఏడాది బాలుర కోసం కొత్త మరుగుదొడ్లు నిర్మించింది. మొత్తం ఖర్చులో తను దాచుకున్న సొమ్ము లక్షా 20 వేల రూపాయలు వెచ్చించింది. స్కూల్‌కి కాయల్ చేస్తున్న సాయం గురించి తెలుసుకున్న తన స్నేహితులు కూడా తనకి తోడ్పాటు అందించారు. ఇలా అందరూ కలిసి ఆ స్కూలుకి మౌలిక వసతులు కల్పించే పనిలో నిమగ్నమయ్యారు.

విద్య భారం కాకూడదు..

విద్య, విద్యార్థుల గురించి కాయల్ ఆలోచనల్లో ఎంతో పరిణతి కనిపిస్తుంది. 'విద్య ఎప్పటికీ భారంగా కనిపించకూడదు. మంచి క్లాసురూమ్‌లు, టెక్నాలజీ, పరిశుభ్రత వంటివి స్కూలు వాతావరణంలో కనిపిస్తే విద్యార్థులు చదువుని విలువగా చూస్తారు. అప్పుడే పెద్ద పెద్ద కలలు కంటారు. లక్ష్యాలు సాధిస్తారు' అని చెబుతోంది. ఇంకా తను ఇలా అంటోంది. 'విద్యార్థులకి ప్రతి రోజూ తమ ప్రతిభని అన్వేషించేలా ఉండాలి. అందుకు వీలుగా వాళ్లు అవకాశాలు పొందాలి. గొప్ప గొప్ప లక్ష్యాలు చేరుకోవడానికి అవి ఎంతో ప్రేరణ ఇస్తాయి. నేను ఇక్కడితో ఆగను. భవిష్యత్తులో ఈ స్కూలుకి బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టుని సిద్ధం చేస్తాను' అని చెబుతోంది.

నా చిన్న నాటి కల నిజం చేసింది..

కూతురు చేసిన ఘనకార్యం గురించి తండ్రి కుజలారజన్ ఇలా అంటున్నారు. 'నేను చదువుకునేటప్పుడు ఈ స్కూల్లో సరైన బెంచీలు లేవు. కంప్యూటర్లు లేవు. తరగతి గది సరైన రీతిలో ఉండేది కాదు. కానీ ఈ రోజు నా కూతురు వాటన్నింటినీ మార్చేసింది. నా చిన్నప్పుడు నా స్కూలు ఎలా ఉండాలని కలలుగన్నానో.. అచ్చం అలానే చేసింది. తను చేసిన పని విద్యార్థులకే కాదు, టీచర్లకి కూడా గొప్ప ఆశని ఇచ్చింది. కాయల్‌ని చూసి నాకు గర్వంగా ఉంది' అని అతను ఎంతో ఉప్పొంగిపోతూ చెబుతున్నాడు.

మేం ఊహించలేదు..

స్కూల్లో చదువుకునే ఓ విద్యార్థి కాయల్ గురించి ఇలా చెబుతున్నాడు. 'పట్టణంలో చదువుకునే ఓ స్టూడెంట్ వచ్చి మా స్కూలుని బాగుచేస్తుందని మేం ఎప్పుడూ ఊహించలేదు. ఇక్కడ అమర్చిన కంప్యూటర్ల వల్ల డిజిటల్ రూపంలో పాఠాలు వినే అవకాశం వచ్చింది. అంతేకాదు, మరుగుదొడ్లు నిర్మించడం వల్ల మాకు ఎంతో సౌకర్యంగా ఉంది. కాయల్ మాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది' అంటున్నాడు.

చర్మ సంరక్షణ ఇలా ...

చలికాలంలో చల్లగాలికి చర్మం పొడిబారుతుంది. తెల్లగా పగుళ్లు ఏర్పడతాయి. చర్మాన్ని కాపాడుకునేందుకు ఈ సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

వేడి నీటితో స్నానం వద్దు : చలికాలంలో దాదాపు అందరూ వేడినీటితో స్నానం చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. దీనివల్ల చర్మ ఆరోగ్యం దెబ్బ తింటుంది. చర్మం మరింత పొడిగా తయారవుతుంది. కాబట్టి స్నానానికి ముందు శరీరం అంతా ఆయిల్ రాసుకుని గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి.

ఆరోగ్యకరమైన ఆహారం : శరీరం పొడి బారకుండా మంచినీళ్లు తాగుతుండాలి. దాంతో పాటు నీరు శాతం ఎక్కువగా ఉన్న సొరకాయ, దోసకాయ, పొట్లకాయ, ఆకుకూరలు తినాలి. ఈ సీజన్‌లో దొరికే సి, ఎ విటమిన్స్ ఉన్న కమల, యాపిల్, ద్రాక్ష పండ్లను తీసుకోవాలి.

వ్యాయామం : వ్యాయామంతో చర్మానికి రక్త ప్రసరణ పెరుగుతుంది. శరీరంలో ఆక్సీకరణ స్థాయిలు వృద్ధి చెంది, శరీరానికి తగినంత ఆక్సిజన్ అందుతుంది. రక్తం చర్మ కణాలను కీలక పోషకాలతో నింపుతుంది. దీంతో చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. నడక, పరుగు లేదా ఏదైనా ఇతర ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యకర రక్తప్రసరణ జరిగి, చర్మాన్ని కాపాడుకోవచ్చు.

శనగపిండి మిశ్రమం : కప్పు శెనగపిండిలో చిటికెడు పసుపు, కొద్దిగా పెరుగు లేదా పాలు కలుపుతూ పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు శరీరానికి పట్టించాలి. కాసేపటి తర్వాత మృదువుగా రుద్దుకోవాలి. అరగంటయ్యాక స్నానం చేయాలి. దీని వల్ల చల్లగాలులకు చర్మం పొడిబారకుండా ఉంటుంది.

తక్కువ గాఢత ఉన్న సబ్బు : గాఢత గుణాలు అధికంగా ఉన్న సబ్బుల్ని వాడడం వల్ల చర్మం మరింత పొడిబారిపోయే ప్రమాదం ఉంది. ఈ కాలంలో గ్లిజరిన్ ఆధారిత సబ్బుల్ని ఉపయోగించడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చర్మతత్వాన్ని బట్టి ఏ సబ్బు సరిపోతుందో, పరిశీలించి వాడాలి.

తోట తరణికి అంతర్జాతీయ పురస్కారం

ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్'కు ఆయనను ఎంపిక చేశారు. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. 'గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇప్పటికే తోట తరణికి మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. తాజా అవార్డు సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

ప్రేమ కథాచిత్రంగా 'జిగ్రీస్'

మౌంట్ మెరూ పిక్చర్స్ బ్యానర్‌పై కామెడీ, డ్రామాతో తెరకెక్కిన ప్రేమకథా చిత్రం 'జిగ్రీస్'. ఈనెల 14న విడుదల కానున్న ఈ సినిమాకు హరీష్‌రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహించారు. ఈశ్వరాదిత్య సినిమాటోగ్రఫీ. ఎడిటర్ చైతన్యరెడ్డి. మ్యూజిక్ కమ్రాన్. నిర్మాత కృష్ణ వాడపల్లి. రామ్ నితిన్, ధీరజ్ ఆత్రేయ, కృష్ణ బూర్గుల, మణివాక ప్రధాన పాత్రల్లో నటించారు. నలుగురు స్నేహితుల మధ్య జరిగే సరదా పంచ్‌లు, చిన్న విభేదాల నేపథ్యంలో చోటుచేసుకునే అంశాలను ఈ చిత్రంలో చాలా చక్కగా ప్రజెంట్ చేశామని నిర్మాత తెలిపారు. ఖచ్చితంగా ఈ సినిమా ఫ్రెండ్‌షిప్ గొప్పతనాన్ని తెలిపే ఓ యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఈ సినిమా టైటిల్‌తోపాటుగా ఫస్ట్‌లుక్‌ను దర్శకుడు సందీప్‌రెడ్డి వంగీ ఆవిష్కరించి చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'జిగ్రీస్' చిన్ననాటి స్నేహితుల బంధం, నాస్టాల్జియా, రోడ్ ట్రిప్, హాస్యాన్ని మేళవించిన వినోదాత్మక చిత్రంగా ఉండనుంది.

సరికొత్త కథే 'సీత ప్రయాణం కృష్ణతో..'

సరికొత్త కథతో మానవీయ సంబంధాలను పట్టిచూపేలా తెరకెక్కిన చిత్రం 'సీత ప్రయాణం కృష్ణతో'. ఈనెల 14న ఈ సినిమా విడుదల కానుంది. రోజా, ఖుషి, దినేష్ ప్రధాన పాత్రధారులుగా దేవేందర్ దర్శకత్వంలో, రోజా భారతి నిర్మించిన చిత్రం ఇటీవల చిత్ర యూనిట్ ప్రచార కార్యక్రమాలను నిర్వహించింది. టీజర్, ట్రైలర్‌లు సోషల్‌మీడియాలో బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఖుషి టాకీస్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కింది. డాక్టర్ టి.రాజీవ్ సమర్పించారు.

'రాజా సాబ్' స్పెషల్ పోస్టర్ రిలీజ్

కథానాయకుడు ప్రభాస్ సినీ ప్రస్థానంలోకి వచ్చి 23 సంవత్సరాలైంది. ఈశ్వర్ సినిమాతో మొదలైన ప్రభాస్ సిల్వర్ స్క్రీన్ జర్నీ బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ సక్సెస్ ఫుల్‌గా కొనసాగుతోంది. ఈశ్వర్ తర్వాత వరుసగా 'రాఘవేంద్ర', 'వర్షం', 'అడవిరాముడు', 'చక్రం', 'ఛత్రపతి', 'పౌర్ణమి', 'యోగి', 'మున్నా' 'బుజ్జిగాడు' 'బిల్లా', 'ఏక్‌నిరంజన్', 'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'రెబల్', 'మిర్చి' వరకు సినిమాలు మంచి పేరుతెచ్చిపెట్టాయి. బాహుబలితో ఆయన పాన్ ఇండియా స్థాయి నటుడిగా గుర్తింపు పొందారు. బాహుబలి రెండు చిత్రాల తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్లు అందుకుంటున్నారు. 'ఈశ్వర్' 2002, నవంబర్ 11న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆయన నట ప్రస్థానం 23 ఏళ్లకు చేరుకున్న సందర్భాన్ని సెలబ్రేట్ చేస్తూ ఆయన కొత్త సినిమా 'రాజా సాబ్' నుంచి చిత్ర యూనిట్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ సినిమా వచ్చే సంక్రాంతి పండుగకు జనవరి 9న విడుదల కానుంది.

'మోగ్లీ' టీజర్ విడుదల

రోషన్ కనకాల హీరోగా వస్తోన్న తాజా చిత్రం 'మోగ్లీ 2025'. ఈ సినిమాకు కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో సాక్షి సాగర్ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను చిత్రబృందం జూనియర్ ఎన్టీఆర్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన డిసెంబరు 12న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీకి కాలభైరవ సంగీతమందించారు.

వారిద్దరికీ చోటు ఖాయం

- వికెట్ కీపర్ కోటాలో పంత్, నితీశ్ కుమార్ స్థానంలో జురెల్
- టీమిండియా బౌలింగ్ కోచ్ డోస్కేట్ ప్రకటన

కోల్‌కతా: 14నుంచి ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే తొలిటెస్ట్‌లో చోటుకోసం రిషబ్ పంత్, ధృవ్ జురెల్ నెట్స్‌లో చెమటోడ్చి సాధన చేస్తున్నారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో భారత ఫీల్డింగ్ కోచ్ ర్యాన్ డోస్కేట్ మాట్లాడుతూ.. వీరిద్దరూ తొలిటెస్ట్ బరిలో దిగడం ఖాయమని పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో రిషబ్ పంత్ గాయపడి దీర్ఘకాలం తర్వాత జాతీయ జట్టులో చోటుకోసం ఎదురు చూస్తున్నాడని, దక్షిణాఫ్రికా-ఎతో జరిగిన మ్యాచ్‌లో ధృవ్ జురెల్ సత్తా చాటాడని, ఈ క్రమంలో వీరిద్దరికీ చోటు దక్కకపోతే తాను ఆశ్చర్యానికి గురవుతానని తెలిపాడు. ఇటీవలకాలంలో జరిగిన ఐదు ఫస్ట్-క్లాస్ క్రికెట్ మ్యాచుల్లో ధృవ్ జురెల్ నాలుగు సెంచరీలతో రాణించాడని, దక్షిణాఫ్రికా-ఎపైనా రెండు శతకాలు బాదాడని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. అద్భుత ఫామ్‌లో ఉన్న జురెల్‌ను బెంచ్‌కే పరిమితం చేయాలని తాను కోరుకోవడం లేదని విలేకరుల అడిగిన ప్రశ్నకు సమాధానంగా డోస్కేట్ తెలిపాడు. నితీశ్ కుమార్ రెడ్డి స్థానంలో అతడు బ్యాటర్ కోటాలో చోటు దక్కించుకోవడం ఖాయమని ప్లేయింగ్ ఎలెవెన్‌లో అతని పేరు కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నానన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 22ఏళ్ల నితీశ్ కుమార్ రెడ్డి ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడని, కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే బౌల్ చేశాడని ఈ సందర్భంగా గుర్తు చేశాడు.

విజయ్ హజారే బరిలో రోహిత్

విజయ్ హజారే వన్డే టోర్నీ బరిలో టీమిండియా స్టార్ ఆటగాడు, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ బరిలోకి దిగుతాడని ముంబయి చీఫ్ సెలెక్టర్ సూచన ప్రాయంగా తెలిపాడు. డిసెంబర్ 24 నుంచి జనవరి 8 వరకు జరిగే ఈ టోర్నీలో రోహిత్ శర్మ పాల్గొంటాడని, ఈ ఏడాది ప్రారంభంలో బిసిసిఐ ఆటగాళ్ల జాతీయ జట్టుకు ఆడకుండా ఉన్న పక్షంలో తప్పనిసరిగా దేశవాళీ లీగ్‌లలో తప్పనిసరిగా ఆడాలని నిబంధనను విధించడమే ఇందుకు ప్రధాన కారణం. దేశవాళీ లీగ్‌లలో ఆడేందుకు రోహిత్ శర్మ ముంబయిలోని శరద్ పవార్ ఇండోర్ అకాడమీలో బుధవారం నుంచి ప్రాక్టీస్ మొదలుపెట్టినట్లు సమాచారం. డిసెంబర్ 3 నుంచి 9 వరకు జరగనున్న దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్, జనవరి 11న ప్రారంభమయ్యే న్యూజిలాండ్ సిరీస్ మధ్య దేశీయ క్యాలెండర్‌లో ఈ మ్యాచ్ ఏకైక వన్డే. రోహిత్ శర్మ విజయ్ హజారే ట్రోఫీకి అందుబాటులో ఉంటానని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కి తెలియజేసినట్లు సమా చారం. ఇక విరాట్ కోహ్లి కూడా దేశవాళీ లీగ్‌లలో ఆడాల్సి ఉంది. ప్రసుతం కోహ్లి లండన్‌లో ఉన్నాడు. అతడు కూడా దేశీయ సర్క్యూట్‌లో ఆడాలని బోర్డు ఆదేశించింది. ఇద్దరు గత సీజన్‌లో ఇద్దరూ ఒక్కో రంజీ మ్యాచ్‌లో ఆడారు. జనవరిలో కోహ్లి 12ఏళ్ల తర్వాత ఢిల్లీ తరపున, రోహిత్ 10ఏళ్ల తర్వాత ముంబయి తరపున ఆడారు. అలాగే ఈ నెల 26న ప్రారంభం కానున్న ముష్తాక్ అలీ టి20 టోర్నీలో రోహిత్ పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

ఫిట్‌గా ఉంటేనే.. : అజిత్ అగార్కర్

ట్రయల్స్‌లో కోహ్లి, రోహిత్ పేర్లు పరిశీలనలో లేవని సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ స్పష్టం చేశారు. ఇద్దరు ఆటగాళ్లు ట్రోఫీల్లోనే కాదని.. పరుగులలో కూడా భారత క్రికెట్ కోసం చాలా చేశారన్నారు. రాబోయే ప్రపంచకప్ (2027) వరకు ఇంకా చాలా దూరం ఉందని.. వారు ఓ ఫార్మాట్‌లో ఆడుతూ సుదీర్ఘ విరామం తర్వాత దేశీయ మ్యాచ్‌లు ఆడుతూ ఉంటే వారి ప్రదర్శనను అంచనా వేస్తూనే ఉంటామన్నారు. 2027 నాటికి అనేక మార్పులు సాధ్యమేనని, అది కోహ్లి, రోహిత్‌పై మాత్రమే ఆధారపడి ఉండదని, అప్పటికి చాలా మంది యువ ఆటగాళ్ల పరిస్థితి కూడా మారవచ్చని అగార్కర్ స్పష్టం చేశాడు. దేశీయ క్రికెట్‌లో పాల్గొనడం వల్ల ఆటగాళ్ల ఫిట్‌నెస్, టెక్నిక్‌ను పరీక్షిస్తుందని.. కోహ్లి, రోహిత్‌కు, దేశీయ క్రికెట్‌కు తిరిగి కేవలం లాంఛనప్రాయం కాకుండా.. ఇది వారి ఫామ్, భవిష్యత్తుకు కీలకంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నాడు.

లక్ష్యసేన్, ప్రణయ్ శుభారంభం

- జపాన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ

టోక్యో: జపాన్ మాస్టర్స్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ శుభారంభం చేశారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో 7వ సీడ్ లక్ష్యసేన్ 21-12, 21-16తో 26వ ర్యాంకర్ కోకి వాటనాబే(జపాన్)ను చిత్తుచేశాడు. ఈ మ్యాచ్‌ను లక్ష్యసేన్ కేవలం 39నిమిషాల్లోనే ముగించాడు. ఇక ప్రణయ్ 16-21, 21-13, 23-21తో గంటా ఎనిమిది నిమిషాల్లో మలేషియాకు చెందిన హో-లియోంగ్‌ను ఓడించాడు. ఇక తరుణ్ మన్నేపల్లి 9-21, 19-21తో 36వ ర్యాంకర్, హెయాక్ జిన్ జోన్(ద.కొరియా) చేతిలో ఓడాడు. ఇక కిరణ్ జార్జ్, ఆయుష్ శెట్టి తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. కిరణ్ జార్జి 20-22, 10-21తో 4వ సీడ్, కోక్ జింగ్(మలేషియా) చేతిలో, ఆయుష్ శెట్టి 16-21, 11-21తో నరోకా(జపాన్) చేతిలో ఓడారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-రుత్విక గద్దె జంట 12-21, 21-19, 20-22తో అమెరికా జంట చేతిలో పోరాడి ఓడింది.

వోల్వార్డ్, ముత్తుసామికి ఐసిసి అవార్డులు

- అక్టోబర్ నెలకు ఉత్తమ ఆటగాళ్లుగా ఎంపిక

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) అక్టోబర్ నెలకు ఉత్తమ మహిళా, పురుష క్రికెటర్ల పేర్లను ప్రకటించింది. ఈసారి రెండు అవార్డులు దక్షిణాఫ్రికా ప్లేయర్లు కైవసం చేసుకోవడం విశేషం. ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన సాధించిన ఎల్ వోల్వార్డ్ ఐసిసి వుమెన్స్ ప్లేయర్ ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకుంది. దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్ సేనురన్ ముత్తుసామి ఐసిసి మెన్స్ ప్లేయర్ అవార్డును అందుకున్నాడు. వోల్వార్డ్ వన్డే ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఎనిమిది మ్యాచులు 470 పరుగులు చేసింది. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో అజేయంగా 169 పరుగులు, భారత్‌తో జరిగిన ఫైనల్‌లోనూ సెంచరీలతో రాణించింది. ఈ అవార్డు కోసం టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, ఆసిస్ ఆల్‌రౌండర్ ఆష్లే గార్డ్‌నర్ పోటీపడ్డారు. ఇక స్పిన్నర్ సేనురన్ ముత్తుసామి పాకిస్తాన్‌కు చెందిన నోమన్ అలీ, రషీద్ ఖాన్(ఆఫ్ఘన్)ను వెనక్కి నెట్టి ఈ అవార్డును అందుకున్నాడు. పాకిస్తాన్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లో 106 పరుగులు, 11 వికెట్లు పడగొట్టాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68